
కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
మంగళవారం 12, ఆగష్టు 2025 16 పేజీలు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో అవినీతి రాజ్యమేలుతుంది. స్మార్ట్ సిటీ కాంట్రాక్ట్ పనుల్లో అధికారులు, కాంట్రాక్టర్లు, ప్రజాప్రతినిధులు స్మార్ట్‌గా కుమ్మకయ్యారు.... అధికారులను సమాచారం అడిగితే కాంట్రాక్టర్ కి తెలుసు అనే నిరక్ష్యంతో సమాధానం చెప్తున్నారు..లేదంటే ఆ పనులు జరిగినప్పుడు మేము విధుల్లో లేము అని సమాధానం చెప్తూ అధికారులు తప్పించుకుంటున్నారు.. ఏదైనా సమాచారం కావాలంటే అప్పుడు జరిగిన పనుల ఎస్టిమేషన్ కాపీ, రికార్డుల ఆధారంగా వివరాలు తెలిపే అవకాశం ఉన్నప్పటికీ తెలుపకుండా దాటవేస్తుడటం గమనార్హం.. సొంత శాఖ అధికారులను కాపాడే ప్రయత్నంలో ప్రభుత్వ ఖజానా,ప్రజాధనం దుర్వినియోగం అవుతుందనే విషయాన్ని మర్చిపోతున్నారు.. ఈ అంశంపై ప్రభాతవార్త కథనం...



• ఎవరి వాటా ఎంత....?

# అధికారుల బదిలీ.. రికార్డుల మాయం

2 లో..

## జగిత్యాల కలెక్టరేట్‌లో అమానవీయ ఘటన...

**స్పందించిన మంత్రి వడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఫోన్లో మెట్పల్లి ఆర్డీవోతో మాట్లాడి 24 గంటల లో సమస్య పరిష్కరించాలి .. లేనిపక్షంలో ఈ నెల 14న ఆ గ్రామానికి వస్తానని ఆర్డిఓ తో మాట్లాడిన మంత్రి లక్ష్మణ్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ప్రజావాణిలో సమస్య తెలిపేందుకు వచ్చిన దివ్యాంగుడిని కానిస్టేబుల్ ఈడు సుకెళ్లిన సంఘటన సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం ముత్యం పేటకు చెందిన దివ్యాంగ బాధితుడు రాజ గంగా రాం గత కొన్ని ఏండ్లుగా ఇంటి ముందర రోడ్డు సమస్య పరిష్కారం కోసం పోరాడుతున్నాడు. దివ్యాంగుడు రాజ గంగారాం ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరిగిన ఫలితం లేకపోవడం తో గత సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు ఇదే విషయమై ఫిర్యాదు సమస్య పరిష్కారం కాకపోవడంతో ఈ సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేయడానికి రాగా అక్కడ ఉన్న సిబ్బంది పోలీసులు కలెక్టర్ వస్తున్నాడని దివ్యాంగుడినీ ఏడ్చికెల్లారు.



2 లో..

# రైతులు అధైర్య పడవద్దు

- రైతాంగానికి సరిపోయినంత యూరియా ఉన్నది
- టిఆర్ఎస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదు
- గత ప్రభుత్వంలోని రైతాంగం తీవ్ర ఇబ్బందులు
- కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేవు
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి వడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: రైతులు యూరియా విషయం లో అధైర్య పడవ వద్దని రైతాంగానికి రావాల్సినంత యూరి యా అందుబాటులో ఉన్నదని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి వడ్లూరీ లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వ్యవసాయ శాఖ జిల్లా వ్యవసాయ శాఖ అధికారులతో మరియు జిల్లా ప్రాథమిక. వ్యవసాయ సహకార సంఘం అధికారులతో , నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి సమీక్షించారు.



2వ పేజీలో...



## సివిల్స్‌లో తెలంగాణ నుంచి అత్యధిక సంఖ్యలో అభ్యర్థులు ఎంపికవ్వాలి

- అన్ని విధాలుగా సహకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది
- మెయిన్స్‌కు ఎంపికైన ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున అందిస్తున్నాం
- ఇంటర్వ్యూకి ఎంపికైన వారికి కూడా లక్ష ఆర్థిక సాయం
- చరిత్రలో నిలిచిపోయే సివిల్స్ అధికారులుగా నిలవాలి డిప్యూటీ సీఎం భట్టి



2వ పేజీలో...

# సివిల్స్‌లో తెలంగాణ నుంచి అత్యధిక సంఖ్యలో అభ్యర్థులు ఎంపికవ్వాలి



అన్ని విధాలుగా సహకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది

మెయిన్స్‌కు ఎంపికైన 180 మందికి ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున అందిస్తున్నాం

ఇంటర్వ్యూకి ఎంపికైన వారికి కూడా లక్ష ఆర్థిక సాయం, ఢిల్లీలో వసతులు కల్పిస్తాం

ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడంలో బ్యూరోక్రసీ పాత్ర కీలకం

చరిత్రలో నిలిచిపోయే సివిల్స్ అధికారులుగా నిలవాలి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

సింగరేణి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం చెక్కుల పంపిణీ

**గోదావరిఖని, ప్రభాతవార్త :** సివిల్స్‌లో తెలంగాణ నుంచి అత్యధిక సంఖ్యలో అభ్యర్థులు ఎంపికవ్వాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ఆయన ప్రజాభవన్‌లో సింగరేణి ఆధ్వర్యంలో మెయిన్స్ కు ఎంపికైన 180 మందికి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మానవ వనరులు అతి ముఖ్యమైనవి అవి బలమైన పెట్టుబడులని, ఆ మానవ వనరులను సానబట్టి వజ్రాలుగా తయారు చేస్తే సమాజానికి పెద్ద ఎత్తున ఉపయోగపడతారని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఆలోచన చేసి సివిల్స్ కు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఎంతో కొంత సాయం చేస్తే వారు లక్ష ్యం సాధించేందుకు ఉపయోగపడుతుందని ఈ కార్యక్రమం చేపట్టినట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. సివిల్స్ సాధించేందుకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు అన్ని విధాలుగా సహకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అభ్యర్థులకు మనో ధ్యైర్యం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వరుసగా రెండో సంవత్సరం ఈ కార్యక్రమం చేపట్టిందని డిప్యూటీ సీఎం తెలిపారు. మెయిన్స్‌కు ఎంపికైన 180 మందికి ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున అందిస్తున్నాము. ఇంటర్వ్యూ కి ఎంపికైన వారికి కూడా లక్ష ఆర్థిక సాయం, ఢల్లీలో వసతులు కల్పిస్తాం అని భరోసా ఇచ్చారు. మొదటి సంవత్సరం 148 మందికి ఆర్థిక సహాయం అందించగా పదిమంది సివిల్ సర్వీసెస్‌కి ఎంపికయ్యారని వివరించారు. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడంలో బ్యూరోక్రసీ పాత్ర కీలకం, ప్రజల జీవన స్థితిగతులు మార్చడానికి సివిల్ సర్వీసెస్ ద్వారా అవకాశముంటుంది. వేలాది మంది రాష్ట్రంలో పనిచేసినా ఎస్.ఆర్ శంకరన్, పార్థసారథి, మాధవరావు వంటి కొద్ది మంది పేర్లు మాత్రమే జనం గుండెల్లో నిలిచిపోయారు అని అన్నారు. నిబద్ధతతో సేవలందిస్తే ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తీసుకువచ్చే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి స్థాయిలో ప్రజలకు చేరవేస్తేనే ప్రభుత్వాలు ఆశించిన లక్ష్యాలు నెరవేరుతాయి అన్నారు. అధికారుల్లో చిత్తశుద్ధి లోపిస్తే ప్రభుత్వ లక్ష్యాలు ఎంత గొప్పగా ఉన్నా ఫలితం ఉండదు అన్నారు. ఎస్.ఆర్ శంకరన్ సాంఘిక సంక్షేమ శాఖలో సెక్రటరీగా ఉన్నప్పుడు చేపట్టిన కార్యక్రమాలు ప్రజల జీవన స్థితిగతులు మార్చడానికి ఉపయోగపడ్డాయి అన్నారు. 45 వేలకు పైబడి ఉన్న సింగరేణి కార్మికులు సింగరేణి సంస్థను బతికిస్తూ పరోక్షంగా లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్నారు. మీ ప్రయత్నంలో, విజయం సాధించే క్రమంలో సింగరేణి కార్మికుల ఆశీస్సులు మీకు ఉంటాయని డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటుందని వీటిలో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ వంటివి ఉన్నాయని, రాష్ట్రం నుంచి ఎక్కువ మంది సివిల్స్ కు ఎంపికైతే రాష్ట్రానికి ఎంతో మేలు కలుగుతుంది అన్నారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాజీవ్ సివిల్స్ అభయ హస్తం పథకం గొప్ప ఆశయంతో జరుపుతున్నామని, ఈ పథకం సహాయంతో సివిల్స్ లో విజయం సాధించి, పరిపాలన విభాగంలో అంకితభావంతో పనిచేయాలని కోరారు. ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ.. సివిల్స్‌కు ఎంపికైన తర్వాత కూడా ఉన్నత స్థాయికి చేరుకునేందుకు ప్రతి నిత్యం శ్రమించాలని పిలుపునిచ్చారు, అలాగే మెయిన్స్‌కు సన్నద్ధం అవుతున్న వారు ప్రతీ నిమిషాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ పేద ఇంటి పిల్లలు కూడా సివిల్స్ లో విజయం సాధించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మార్గనిర్దేశంలో ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. సివిల్స్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ఆర్థిక ఇబ్బందుల గురించి ఆలోచించకుండా లక్ష ్య సాధన పైనే పూర్తి దృష్టి సారించడం కోసం ఒక్కొక్కరికి లక్ష రూపాయల నగదు ప్రోత్సాహకం అందించడం జరుగుతుందన్నారు. ఈ ఏడాది ఎక్కువ మంది ప్రిలిమ్స్ లో ఉత్తీర్ణత సాధించి, లక్ష రూపాయల నగదు ప్రోత్సాహకం అందుకోవటం ఆనందంగా ఉందన్నారు. 30 మంది సివిల్స్ విజేతలకు మెమెంటోల బహూకరకాగా 2024లో తెలంగాణ ప్రాంతం నుండి సివిల్స్ విజేత్కలెన 30 మందికి ఈ సందర్భంగా మెమెంటోలను బహూకరించారు. వీరిలో రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకం కింద లబ్ధి పొందిన అభ్యర్థుల్లో వరంగల్ కు చెందిన ఎట్టబోయిన సాయి శివాని సివిల్స్ లో 11వ ర్యాంక్ సాధించడంపై ముఖ్య అతిథులు తమ అభినందనలు కురిపించారు. అలాగే ఫారెస్ట్ సర్వీసెస్ కి ఎంపికైన నలుగురికి, ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంపికైన ఇద్దరికి కూడా ఈ సందర్భంగా జ్ఞాపికలను అందజేశారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన మాక్ ఇంటర్వ్యూల ద్వారా లబ్ధి పొందిన కర్ణాటక నుంచి ఒక్కరు, మహారాష్ట్ర నుంచి ఒకరికి జ్ఞాపికలను అందజేశారు. సమాజ సేవా కార్యక్రమాలలో సింగరేణి భేష్ ఎమ్మెల్యేల ప్రశంస రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకంతో పాటు సింగరేణి సంస్థ తెలంగాణ ప్రాంతంలో అనేక సామాజిక బాధ్యత కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తుందని, విద్య, ఉపాధి అవకాశాల పెంపుదలకు కంపెనీ చేస్తున్న కృషి ప్రశంసనీయమని సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు గడ్డం వినోద్, గండ్ర సత్యనారాయణ, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, కనీస వేతనాల అమలు కమిటీ చ్కైర్మన్ జనక్ ప్రసాద్ తదితరులు ప్రశంసించారు. ఈ కార్యక్ర మంలో సింగరేణి ్కడెరెక్టర్లు డి.సత్యనారాయణ రావు, ఎల్వి. సూర్యనారాయణ, కె.వెంకటేవ్వర్లు, గౌతం పోట్రు, జిఎం కో ఆర్డినేషన్ ఎస్‌డిఎం సుభానీ, అధికారుల సంఘం నాయకులు లక్షి ్మపతి గౌడ్, నరసింహ తదితరులున్నారు.



# రైతులు అధైర్య పడవద్దు

రైతాంగానికి సరిపోయినంత యూరియా ఉన్నది

టిఆర్ఎస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదు

గత ప్రభుత్వంలోని రైతాంగం తీవ్ర ఇబ్బందులు

కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేవు

రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి వడ్లూరి లక్ష ్మణ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** రైతులు యూరియా విషయంలో అధైర్య పడవ వద్దని రైతాంగానికి రావాల్సినంత యూరియా అందుబాటులో ఉన్నదని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి వడ్లూరీ లక్ష ్మణ్ కుమార్ పేర్కొన్నారు సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వ్యవసాయ శాఖ జిల్లా వ్యవసాయ శాఖ అధికారులతో మరియు జిల్లా ప్రాథమిక. వ్యవసాయ సహకార సంఘం అధికారులతో , నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష ్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి సమీక్షి ంచారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని.. రైతులకు ఎరువులు సకాలంలో అందించాలి. జిల్లాకు సంబంధించిన రైతాంగం మొత్తం యూరియా విషయంలో కొంత ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం దృష్ట్యా ఈ రోజు జిల్లా కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులు, సహకార సంఘ సంస్థల అధికారులతో కలిసి సమావేశాన్ని ఏర్పాటు చేసి పలు అంశాలపై చర్చించడం జరిగింది. సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష ్మణ్ కుమార్ మాట్లాడుతూ గత ఏడాది ఆగస్టు నెల వరకు 23వేల 3 వందల మెట్రిక్ టన్నుల యూరియాను ఆయా గ్రామాల్లో రైతులకు అందజేయడం జరిగింది. పోయిన ఏడాది నుండి ఇప్పటి వరకూ సుమారు 21 వేల మెట్రిక్ టన్నుల యూరియాను సొసైటీల ద్వారా రైతాంగానికి అందజేయడం జరిగింది. ఇంకా 2 వేల మెట్రిక్ టన్నుల యూరియా గోదాములో నిల్వ ఉందని అన్నారు. ఇప్పటికే సంబంధిత శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు తో మాట్లాడటం జరిగింది, ఢిల్లీ పర్యటన సందర్భంగా అక్కడ కేంద్ర శాఖ మంత్రివర్యులను కలవడం జరిగింది. చైనా నుండి ముడి సరుకు దిగుమతి కొంత ఆలస్యం కావడం వల్ల ఇట్టి సమస్య ఏర్పడటం జరుగుతుందని కేంద్ర మంత్రిగారు చెప్పడం జరిగింది. రైతులకు యూరియా పరంగా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకునే బాధ్యత ప్రభుత్వానిది అన్నారు. రైతులు ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదు. ప్రతి రైతుకు సరిపడ యూరియా అందిస్తామన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు సరిపడ ఎరువుల అందుబాటులో ఉన్నాయి వ్యవసాయ శాఖ అధికారులు సహకార సంఘం అధికారులు రైతుల పట్ల ఆప్యాయతగా సానుకూలంగా రైతులతో మాట్లాడాలి ఒకటి రెండు రోజులకు ఒకసారి ఎరువుల స్టాక్ వస్తుంటాయి లేవు అనకూడదు ప్రైవేటు మందుల దుకాణాలలో ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు అమ్మే విధంగా రైతులకు అందించాలని అధికారులను ఆదేశించారు

# జగిత్యాల కలెక్టరేట్‌లో అమానవీయ ఘటన...

**స్పందించిన మంత్రి వడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**ఫోన్లో మెట్పల్లి ఆర్డీవోతో మాట్లాడి 24 గంటల లో సమస్య పరిష్కరించాల్ఫీ లేనిపక్షంలో ఈ నెల 14న ఆ గ్రామానికి వస్తానని ఆర్డిఓ తో మాట్లాడిన మంత్రి లక్ష ్మణ్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ప్రజావాణిలో సమస్య తెలిపేందుకు వచ్చిన దివ్యాంగుడిని ఒ కానిస్టేబుల్ ఈడుసుకెళ్లిన సంఘటన సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం ముత్యంపేటకు చెందిన దివ్యాంగ బాధితుడు రాజ గంగారాం గత కొన్ని ఏండ్లుగా ఇంటి ముందర రోడ్డు సమస్య పరిష్కారం కోసం పోరాడుతున్నాడు. దివ్యాంగుడు రాజ గంగారాం ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరిగిన ఎలాంటి ఫలితం లేకపోవడంతో గత సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు ఇదే విషయమై ఫిర్యాదు సమస్య పరిష్కారం కాకపోవడంతో ఈ సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేయడానికి రాగా అక్కడ ఉన్న సిబ్బంది పోలీసులు కలెక్టర్ వస్తున్నాడని దివ్యాంగు డి నీ ఏడ్చికెల్లారు. అదే సమయంలో కలెక్టర్ సత్యప్రసాద్ ప్రజావాణి హాల్లోకి వస్తు దివ్యాంగుడిని చూసుకుంటూ హాలు లోకి వెళ్లిపోయాడు. ప్రజవాని లో ఫిర్యాదు చేయడానికి వచ్చిన ప్రజలు ఒక్కసారిగా దివ్యాంగున్ని వీల్చరులు ఈడ్చుకుంటూ తీసుకెళ్లడం చూసి దిగ్భ్రాంతికి లోనయ్యారు. 24 గంటల్లో వికలాంగుడి సమస్య పరిష్కరించాలి..మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్ కు ఫోన్ లో తెలిపిన మంత్రి లక్ష ్మణ్ కుమార్....జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన రాజా గంగారాం ఇంటికి వెళ్లడానికి రోడ్డు సమస్యను 24 గంటల్లో పరిష్కరించి నివేదిక సమర్పించాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి వడ్లూరు లక్ష ్మణ్ కుమార్ మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్ తో ఫోన్లో మాట్లాడి మాట్లాడరు..వికలాంగుడైన రాజ గంగారం సోమవారం జగిత్యాల కలెక్టరేట్లో ప్రజావాణిలో ఫిర్యాదు చేరడాని రాగా ఈ సంఘటన విషయం తెలియగానే కలెక్టర్ ఆఫీస్ కు రావడం జరిగిందని తెలిపారు. వికలాంగుడి వివరాలు తెలుసుకొని మంత్రి లక్ష ్మణ్ కుమార్ కలెక్టర్ ఆఫీసు నుండి మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్ కు ఫోన్ చేసి మల్లాపూర్ మండల్ ముత్యంపేటకు చెందిన దివ్యాంగుడైన రాజ గంగారం ఇంటికి వెళ్లి ఇల్లుకు సంబంధించిన రోడ్డు సమస్య ఉంటే పరిష్కరించాలని ఇంటికి వెళ్లాలంటే చట్టపకారం రోడ్డు అవసరమనిఈ నిబంధనలు ఉన్నాయని దానికి సంబంధించిన రోడ్డుకి ఏమైనా డబ్బులు ఖర్చు అవుతాయి అనుకుంటే ప్రభుత్వ పరంగా అందజేస్తామని ఎలాంటి సమస్య ఉన్న పరిష్కరించి 24 గంటలలో రిపోర్టు నాకు అందజేయాలని పేర్కొన్నారు ఒకవేళ సమస్య పరిష్కారం గాని పక్షంలో నేను ఈ నెల 14న స్వయంగా ఆ గ్రామానికి వచ్చి పరిశీలిస్తానని ఫోన్లో మంత్రి లక్ష ్మణ్ కుమార్ ఆర్డిఓ శ్రీనివాస్ కు తెలిపారు.

# ఎవరి వాటా ఎంత....?

## అధికారుల బదిలీ.. రికార్డుల మాయం

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అవినీతి రాజ్యమేలు తుంది. స్మార్ట్ సిటీ కాంట్రాక్ట్ పనుల్లో అధికారులు, కాంట్రాక్టర్లు, ప్రజాప్రతినిధులు స్మార్ట్ గా కుమ్మకయ్యారు....అధికారులను సమాచారం అడిగితే కాంట్రాక్టర్ కి తెలుసు అనే నిరక్ష్యంతో సమాధానం చెప్తున్నారు.. లేదంటే ఆ పనులు జరిగినప్పుడు మేము విధుల్లో లేము అని సమాధానం చెప్తూ అధికారులు తప్పించు కుంటున్నారు.. ఏదైనా సమాచారం కావాలంటే అప్పుడు జరిగిన పనుల ఎస్టిమేషన్ కాపీ, రికార్డుల ఆధారంగా వివరాలు తెలిపే అవకాశం ఉన్నప్పటికీ తెలుపకుండా దాటవేస్తుడటం గమనార్హం.. సొంత శాఖ అధికారులను కాపాడే ప్రయత్నంలో ప్రభుత్వ ఖజానా, ప్రజాధనం దుర్వినియోగం అవుతుందనే విషయాన్ని మర్చిపోతున్నారు.. ఈ అంశంపై ప్రభాతవార్త కథనం. పనులు పూర్తి...రికార్డులు మాయం: స్మార్ట్ పనుల్లో అవకతవకలు ఒక్కోటిగా వెలుగు లోకి వస్తున్నాయి...స్మార్ట్ సిటీ పనుల్లో భాగంగా రోడ్లు, వీధి దీపాలు, నూతన కరెంట్ పోల్స్, డ్రైనేజీలు, సీసీ కెమెరాలు, పుట్ పాత్, ఇతర పనులుచేజిక్కించుకున్న కాంట్రాక్టర్స్ చేసిన పనులకు బిల్లులు అధికారులు చెల్లించారు..మరి ఆ పనుల్లో నాణ్యత చెక్ చేసి, క్వాలిటీ కంట్రోల్ అధికారులు సర్టిఫై చేస్తే, బిల్లులు చెల్లించారా లేక లంచం తీసుకొని బిల్లు చెల్లించార అనే విషయం స్మార్ట్ సిటీ పనులను చూస్తే ఇట్టే అర్థం చేసుకోవచ్చు...ఎంత బిల్లులు చెల్లించారో రికార్డులు కావాలంటే మాత్రం అక్కడ ఉండవు...లేవు అనే సమాధానం వినిపిస్తుంది... ఎవరి వాటా ఎంత...:నాణ్యత లేకుండా కాంట్రాక్టర్ చేసిన పనులకు బిల్లులు చెల్లించడానికి, స్మార్ట్ సిటీ పనుల్లో భారీ మొత్తంలో అధికారులు, ప్రజాప్రతినిధులు మామూళ్ళు తీసుకున్నట్లు సమాచారం...అందుకే కార్యాలయంలో అసలు రికార్డులే లేకుండా మాయం చేస్తుండటం విశేషం.... స్మార్ట్ సిటీ పనుల్లో జరిగిన భారీ అవకతవకలపై ఏసీబీ అధికారులు ఎందుకు దృష్టి సారించడం లేదు అనే విమర్శలు లేకపోలేదు... ఇదంతా ఉన్నతాధికారులు కనుసన్నల్లో జరుగుతుందా అనే అనుమానాలు లేకపోలేదు.. ఇప్పటికైనా విచారణ జరిపి కాంట్రాక్టర్ తీసుకున్న బిల్లులను రికవరీ చేస్తారా లేక అధికారుల గుట్టు రట్టు అవుతుందనే ఉద్దేశ్యంతో విషయాన్ని సద్దుమణిగించే ప్రయత్నాలు మొదలు పెడతారా చూడాలి....

## నూతన సంఘాల ఏర్పాటులో జిల్లా ఆదర్శంగా నిలవాలి:కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

అర్హులైన మహిళలు, వృద్ధమహిళలు, దివ్యాంగులు కిషోర బాలికలను నూతనంగా స్వయం సహాయక సంఘాలలో చేర్పించాలని, కరీంనగర్ జిల్లా రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ పమేలా సత్పతి పిలుపునిచ్చారు. మహిళలను, వృద్ధులు, దివ్యాంగులు.. కిషోర బాలికలను సంఘాలలో చేర్పించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో డి.పి.యంలు, ఏ.పి.యంలు, సి.సిలు, మండల సమాఖ్య పతాధికారులకు అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో సంఘాలలో లేని వారిని గుర్తించుటకు సర్వే చేయాలని సూచించారు. ఈ సర్వే ఆధారంగా మహిళలను కొత్త సంఘాలుగా లేదా పాత సంఘాలలో చేర్పించడం, సదరం జాబితా, చేయుత పెన్షన్ జాబితా ఆధారంగా 60 సంవత్సరాలు పైబడిన అర్హత గల వారితో వృద్ధుల సంఘాలను, దివ్యాంగులతో దివ్యాంగుల సంఘాల ఏర్పాటు చేయాలని సూచించారు.15 నుండి 18 సంవత్సరాల బాలికలతో కిషోర బాలికలతో సంఘాల ఏర్పాటును ఈ నెల చివరి తేదిలోగా పూర్తి చేయాలని ఆదేశించారు.నిరక్షరాసులైన వారిని



సర్వే ద్వారా గుర్తించి వారి వివరములను నమోదు చేయించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థాయిలో ఉన్న జిల్లాను ప్రథమ స్థాయిలోకి తీసుకురావాలని తెలిపారు. తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా సర్వే ఆధారంగా అర్హత గల వారితో ఎస్ఎస్సి,ఇంటర్ చదివేలా ప్రోత్సహించి వారితో రిజిస్ట్రేషన్ అడ్మిషన్ తీసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీధర్, జె.రవి కుమార్, అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, డి.పి.యంలు, ఏ.పి.యంలు,మండల సమాఖ్య పతాధికారులు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా కార్యకలాపాల మండల ప్రణాళిక సమావేశం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



యైటింక్లయిన్‌కాలనీలోని బిఎంఎస్ కార్యాలయంలో హర్ ఘర్ తిరంగా కార్యకలాపాల మండల ప్రణాళిక సమావేశం సోమవారం జరిగింది. ఆగస్టు 15లోపు హర్ ఘర్ తిరంగా యాత్ర ప్రణాళికలో భాగంగా చేయబోవు కార్యక్రమాల గురించి చర్చించారు. నాయకులు మాట్లాడుతూ అమరవీరుల స్మారక విగ్రహాలు పరిశుభ్రతలో భాగంగా నేడు ఉదయం 10 గంటలకు గాంధీ నగర్‌లోని మహాత్మ గాంధీ విగ్రహ పరిశుభ్రత కార్యక్రమంలో అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు మూకిరి రాజు, మండల అధ్యక్షుడు ఆకుల శశి, జనరల్ సెక్రెటరీ ఆకుల కుమార్ గౌడ్, మారేపెల్లి శ్రీనివాస్, లింగం నాయక్, ఐలవేని అనిల్ కుమార్, దూడపాక కుమార్, మంద సాయి ప్రణీత్, శెట్టిపాలెం నాగేందర్ తదితరులున్నారు.

## పంద్రాగస్టు వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు

కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో అట్టహాసంగా నిర్వహించేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం అన్ని శాఖల అధికారులతో పంద్రాగస్టు వేడుకలపై సన్నాహక సమావేశం నిర్వహించారు. చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. వేదిక, సీటింగ్ ఏర్పాట్లను పక్కాగా చేయాలని, వర్షాలు కురుస్తున్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వైద్య బృందాన్ని,108 అంబులెన్స్ ను వేదిక వద్ద అందుబాటులో ఉంచాలన్నారు. ఎలాంటి లోటుపాట్లకూ తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. వివిధ శాఖల పనితీరును చాటేలా శకటాల ప్రదర్శనతో పాటు స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన వివరాలతో ప్రగతిని ప్రతిబింబించేలా శకటాలు, స్టాల్స్ ఉండాలన్నారు. ప్రోటోకాల్ ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అక్షరాస్యత శాతాన్ని పెంపొందించడానికి నవ భారత్ సాక్షరతా

పెద్దపల్లి జిల్లా విద్యాధికారి మాధవి

పెద్దపల్లి, ప్రభాతవార్త:

జిల్లాలో నిరక్షరాస్యతను పూర్తిగా నిర్మూలించి అక్షరాస్యత శాతాన్ని పెంపొందించడానికి నవ భారత్ సాక్షరతా కార్యక్రమం ఉల్లాస్ ఉపయోగపడుతుందని పెద్దపల్లి జిల్లా విద్యాధికారి మాధవి అన్నారు. ఉల్లాస్ కార్యక్రమంపై మండల రిసోర్స్ పర్సన్స్‌కి శిక్షణ ఇచ్చేందుకు సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అక్షరాస్యత లేనంత మాత్రాన వయోజనులను తక్కువ అంచనా వేయకూడదని, వారికి అపారమైన జీవితానుభవం ఉంటుందని అన్నారు. చదువురాని వారందరికీ అక్షరాలు నేర్పించడానికి ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. జిల్లాలోని 14 మండలాల నుండి 28 మంది ఉపాధ్యాయులు పాల్గొన్న ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ పర్సన్స్ జక్కం శ్రీనివాస్, సిహెచ్.స్వరూప్ చంద్, బి.అనిల్ ప్రసాద్ జీవన నైపుణ్యాలను పెంపొందించుకోవడం, వాలంటీర్లను ప్రోత్సహించడం, అక్షరాస్యతా కేంద్రాల నిర్వహణ, వయోజన విద్య బోధనా పద్ధతులు, పాఠ్యాంశాల మార్గదర్శకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వయోజన విద్య ఏపీవో ఎం.శ్రీనివాస్ సమన్వయ పరచగా కోర్సు డైరెక్టర్‌గా పెద్దపల్లి ఎంఈఓ టి.సురేందర్ కుమార్ వ్యవహరించారు .

## మెరుగైన రవాణా సదుపాయాలతోనే గ్రామాల అభివృద్ధి

పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



మెరుగైన రవాణా సదుపాయాలతోటే గ్రామాల అభివృద్ధి చెందుతాయని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. మండలంలోని కదంబాపూర్ గ్రామంలో రాజీవ్ నగర్ నుండి కాల్వ శ్రీరాంపూర్ రహదారి వరకు 1 కోటి 50 లక్షల సీఆర్ఆర్ గ్రాంట్ నిధులతో నూతన బీటీ రోడ్డు నిర్మాణానికి స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలోని గ్రామీణ రోడ్లను అనుసంధానం చేయడం ద్వారా గ్రామాల సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడుతున్నట్లు అన్నారు. నెలరోజుల్లోగా ఈ రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.కదంబాపూర్ లోని వివేకానంద విగ్రహం నుండి కనుకుల చౌరస్తా వరకు బిటి రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు చేసినట్టు తెలిపారు. త్వరలోనే రోడ్డు మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, చిలుక సతీష్, శ్రీగిరి శ్రీనివాస్, దామోదర్ రావు, పన్నాల రాములు, కోడెం అజయ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ రీఫిలింగ్ చేయడం చట్టరీత్యా నేరం

గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి

గ్యాస్ స్టవ్‌లు, సిలిండర్ల రిపేర్ షాపుల్లో ఆకస్మిక తనిఖీలు

గ్యాస్ స్టవ్‌లు, సిలిండర్ల రిపేర్ షాప్ యజమానుల బైండోవర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.

గ్యాస్ రీఫిలింగ్ చేయడం చట్టరీత్యా నేరమని గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి అన్నారు. గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి సిబ్బందితో కలిసి గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి లక్ష్మి నగర్‌లో కొంతమంది గ్యాస్ స్టవ్‌లు, సిలిండర్ల రిపేరు పేరుతో షాప్‌లలో పెద్ద గ్యాస్ సిలెండర్ నుండి చిన్న సిలెండర్‌లలో గ్యాస్ రీఫిలింగ్ చేస్తున్నారనే సమాచారం మేరకు ప్రజాభద్రత చర్యలలో భాగంగా గోదావరిఖని లక్ష్మీనగర్ లోని అన్ని గ్యాస్ స్టవ్, సిలెండర్‌లకు సంబంధించిన షాపులని సోమవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంతమంది షాపు యజమానులు, కొంతమంది వ్యక్తులు అక్రమార్జనకు అలవాటు పడి చట్ట విరుద్ధంగా పెద్ద సిలిండర్ లను గ్యాస్ రిపేర్ షాపు యజమానులకు అమ్మడం, ఆ గ్యాస్ ను షాప్ యజమానులు చిన్న సిలిండర్లలోకి, ఎలక్ట్రిక్ డిసి మోటార్ల ద్వారా పైపులు బిగించి కార్లలో గ్యాస్ రీఫిలింగ్ నిర్వహించడం జరుగుతుందని, అలా గ్యాస్ నింపే క్రమంలో కొద్ది రోజుల క్రితం గ్యాస్ సిలిండర్ నుండి మంటలు రావడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారని, కొంతమంది వెంటనే స్పందించడం వల్ల మంటలు ఆర్పగలిగారని లేకుంటే పెద్ద ప్రమాదం జరిగేది అన్నారు. చట్ట విరుద్ధంగా సిలిండర్‌ల నుంచి గ్యాస్ రీఫిలింగ్ చేయడం నేరం, వారికి సిలెండర్‌లు అమ్మి సహకరించిన వారు కూడా నేరస్తులుగా పరిగణించబడతారని అన్నారు. ప్రజలు నివాసం, రద్దీగా ఉండే ప్రాంతాల్లో షాప్‌లలో నింపి ఉన్న గ్యాస్ సిలెండర్స్ నిల్వ చేయడం ప్రమాదకరమని, వాటిని గ్యాస్ గోదాంలలోనే ఉంచాలని, గ్యాస్ స్టవ్, సిలెండర్ షాప్‌లలో రీఫిలింగ్ చేయడం అనేది ప్రమాదకరమని, ఇలాంటి చట్ట విరుద్ధమైన పనులు చేసే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు . సిఐ తెలిపారు.

## పాఠశాలల ప్రిన్సిపల్స్‌తో సమీక్ష

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 1 ఆధ్వర్యంలో నిర్వహించనున్న 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించి బ్యాండ్ పార్టీ, కలర్ పార్టీ, పలు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి బ్యాండ్ పార్టీ, కలర్ పార్టీ, పలు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి పాఠశాలల ప్రిన్సిపల్స్‌తో ఎస్‌ఓటూ జిఎం ఆంజనేయ ప్రసాద్ సమీక్ష నిర్వహించారు. సోమవారం సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఈ సమావేశం జరిగింది. ఈ నెల 15న స్థానిక జిఎం కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు, ఈ కార్యక్రమంలో దేశ భక్తి ఉట్టి పడేవిధంగా స్కూల్ విద్యార్థులచే నృత్య కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంకు హాజరు అయి విజయవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సింగరేణి స్కూల్, శ్రీరామ విద్యా నికేతన్, సెయింట్ పాల్ స్కూల్, ఎస్‌వి కాన్సెప్ట్ హై స్కూల్, సెక్రెడ్ హార్ట్స్ స్కూల్, ఉషోదయ స్కూల్, శ్రీచైతన్య స్కూల్, జడ్పిహెచ్ఎస్ గర్ల్స్ స్కూల్ ప్రిన్సిపల్స్ పాల్గొనగా, సింగరేణి పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్, డిప్యూటి పర్సనల్ మేనేజర్ వేణు, సీనియర్ పిఓ హనుమంత రావు, కోఆర్డినేటర్లు మేడి తిరుపతి, నగునూరి రవి కుమార్ తదితరులున్నారు.

## బొగ్గు ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకొని ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలి

సింగరేణి ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య

మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యులతో సమావేశం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు కొనసాగించాలన్న, లాభాల బాటలో పయనించాలన్న బొగ్గు ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకుని, వినియోగదారులకు అవసరమైన నాణ్యతతో కూడిన బొగ్గు సరఫరాకై ఉద్యోగులు అందరూ నాణ్యత, భద్రత ప్రమాణాలను అధిక ప్రాధాన్యతనిస్తూ ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని సింగరేణి ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య అన్నారు. ఈ నెల 12వ నుంచి 16వ తేదీ వరకు మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యులు అన్ని గనులలో కంపెనీ యొక్క స్థితి గతులను గురించి, ప్రస్తుత సంవత్సర ఉత్పత్తి లక్ష్యాలు, ఉత్పాదకత, పరికరాల వినియోగం, ఖర్చు, ఏరియాలో, కంపెనీలో ఉత్పత్తి స్థితి మొదలైన అంశాలపై ఉద్యోగుల అభిప్రాయాలు తెలుసుకొనుటకు రూపొందించిన ఈ కార్యక్రమంపై ముఖ్య అధికారులు, మల్టీ డిపార్ట్మెంటల్ బృందం సభ్యులతో కలిసి జిఎం కాన్ఫరెన్స్ హాల్‌లో మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. 202526 ఆర్థిక సంవత్సరంలో మనకు నిర్దేశించుకున్న నాణ్యమైన బొగ్గు ఉత్పత్తిని లక్ష్యాలను సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రచార మాధ్యమాల ద్వారా అధిక ప్రచారం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వకీలుపల్లి ఏజంట్ ఎ.నెహ్రూ, ఏరియా ఇంజనీర్ సుజన్ మెహ్రా, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి పి.అరవింద్ రావ్, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం వర్క్ షాప్ రాంరెడ్డి, సీనియర్ సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, వకీల్ పల్లి మేనేజర్ రవికిరణ్, శ్రవణ్ మేనేజ్మెంట్ ట్రైనీ ఐఇ, సీనియర్ పర్సనల్ అధికారి సాధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**
జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జమ్మికుంట మున్సిపల్, మండల పరిధిలోని అన్ని గ్రామాలలో నులి పురుగుల నిర్మూలన మాత్రలు ఆల్బెండజోల్ 44 ప్రభుత్వ పాఠశాలలు, 56



అంగన్ వాడీ కేంద్రాలు, 17 ప్రైవేట్ పాఠశాలలు, 4 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, 3 ప్రైవేటు జూనియర్ కళాశాలలు, 1 ప్రభుత్వ డిగ్రీ కళాశాల, 2 ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో పిల్లలకు వైద్య సిబ్బంది పర్యవేక్షణలో పంపిణీ చేశారు. జమ్మికుంట ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో డిప్యూటీ డిఎం హెచ్ఓ డాక్టర్ చందు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేసి లాంచనంగా కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు మాట్లాడుతూ ఆల్బెండజోల్ వేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి పిల్లలకు వివరించారు. మాత్రలు వేసుకోకుండా ఉన్న పిల్లలకు ఈనెల 18 వ తేదిన వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాజేష్, డాక్టర్ వందన, డాక్టర్ ఫర్హానుద్దీన్, డాక్టర్ బిందు, డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ సంధ్య, హెల్త్ ఎడ్యుకేటర్స్ పంజాల ప్రతాప్ గౌడ్, అడిదెల మోహన్ రెడ్డి, సూపర్‌వైజర్స్ రత్నకుమారి, అరుణ, కుసుమ కుమారి, సదానందం, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**టాప్ర కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ డిమాండ్**

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:** పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని టాప్ర కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమన్వయ సమితి ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం హైదరాబాద్ లోని ఇందిరాపార్కు వద్ద నిర్వహించిన మహాధర్నాలో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ బాధ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టాప్ర కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, ప్రధాన కార్యదర్శి గద్దం అశోక్, గౌరవ అధ్యక్షుడు కట్ల నాగభూషణా చారి లు మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వము పెన్షనర్ల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా, పురవృద్ధులైనటువంటి పెన్షనర్స్ కు వైద్య పరంగా నగదు రహిత వైద్య సౌకర్యాన్ని రాష్ట్రములోని అన్ని కార్పొరేట్ హాస్పిటల్స్ లో అందించాలని, ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్స్ కు పెన్షనరీ బెనిఫిట్స్ దశలవారీగా కాకుండా ఒకేసారి విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదే విధంగా ప్రస్తుత ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా పాత పెన్షన్ విధానాన్ని అమలుపరుస్తూ, నూతన పిఆర్సీ జూలై 2023 నుండి పెన్షనర్స్, ఉద్యోగ, ఉపాధ్యాయులకు వర్తించే విధంగా జీవో విడుదల చేయాలని, పెండింగ్ లో ఉన్న ఐదు డిఏ లను ఇంకా పెండింగ్ లో ఉంచకుండా వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మహా ధర్నా కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బొంగోని వెంకటయ్య, గరిగే చంద్రయ్య, మారేపల్లి మొగిలి, పెద్దపేట రమేష్, శనిగరం నరేందర్, చీకట్ల సమ్మయ్య, మండల వీరస్వామి, తాటిపాముల కనకయ్య, చొల్లేటి మల్లారెడ్డి, గాజుల బుచ్చిరాజం, భారత ప్రభాకర్, గూడూరి స్వామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతుభీమా వానాకాలం 2025 దరఖాస్తుకి ఆహ్వానం....!!

**ప్రభాతవార్త కేశవపట్నం ఆగస్టు11**

2025 సంవత్సరానికి సంబంధించి రైతు బీమా కొరకు దరఖాస్తులు తీసుకోవడం జరుగు తుంది, 05.06.2025 నాటికి కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు వచ్చి,ఆధార్ కార్డు ప్రకారం 14.08.1966 నుండి 14.08.2007 సంవత్సరాల మధ్య జన్మించి, 18నుంచి 59సంవత్సరాల మధ్య వయసులో ఉన్న రైతులు అందరు కూడ కేశవపట్నం, భీమారం, ఇప్పలగూడెం గ్రామాలలో ఉన్న రైతు వేదికలలో వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి మీ యొక్కదరఖాస్తులనున్వయంగా పట్టాదారు(రైతు)వచ్చి దరఖాస్తు చేసుకోవాల్సిందిగా వ్యవసాయ శాఖ తరపున తెలియ జేయడం జరుగుతున్నది గడువు తేది. 13.08.2025 మండల వ్యవసాయ అధికారి.వ్యవసాయశాఖ కేశవపట్నం అధికారులు తెలియజేయుచున్నారు.

## మేడిపల్లి మండల బీజేపీ అధ్యక్షులు చిట్యాల సురేష్ ఆధ్వర్యంలో తిరంగా యాత్ర

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



భారతీయ జనతా పార్టీ మేడిపల్లి మండల అధ్యక్షులు చిట్యాల సురేష్ గారి ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. హర్ఘర్ తిరంగా ద్వారా ప్రజలలో జాతీయ భావం పెంపొందించే విధంగా స్వాతంత్రం కోసం మహనీయులు చేసిన పోరాటాలని స్మరించుకుంటూ ప్రతి ఒక్కరిలో దేశం పట్ల,జాతీయ జెండా పట్ల పౌరులలో జాతీయ భావం పెంచే ఈ కార్యక్రమ అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సినియర్ నాయకులు యస్ ఏన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గోస్కి మధు,తిరుతి రెడ్డి,ధర్మ రెడ్డి,మేకలా రాజు, హనుమండ్లు, హనుమాన్ చారి, బత్తుల రమేష్, గణేష్, జింక మధు,అదే రమేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గడి పాఠశాలలో నులిపురుగుల నిర్మూలనకు అల్బెండజోల్ మాత్రలు....

**కోరుట్ల, ప్రభాతవార్త**



పట్టణంలోని ప్రాథమిక పాఠశాల (యస్ ఆర్ యస్ పి) క్యాంప్ గడి కల్లూరు రోడ్ కోరుట్ల లో జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవన్ని పురస్కరించుకొని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వైద్య సిబ్బంది శృతి లయ,హెడ్ మాస్టర్ నునావత్ రాజు, ఆశ కార్యకర్త అన్నాపూర్ణ లు అందించారు. హెడ్ మాస్టర్ నునావత్ రాజు మాట్లాడుతూ అల్బెండజోల్ మాత్రలు వేసుకోవడం వల్ల శక్తిని పెంచే ఆట కార్యకలాపాలు,మెరుగైన రక్త హీనత,ఆరోగ్యకరమైన మరియు పురుగులు లేని సమాజం,మెరుగైన పోషక హార స్థితి,పాఠశాలలో మెరుగైన హాజరు,అభ్యాసం వంటి ప్రయోజనాలు పొందవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ నునావత్ రాజు, వైద్య సిబ్బంది డాక్టర్ కాసుల శృతి లయ,ఆశ వర్కర్ అన్నపూర్ణ, ఉపాధ్యాయులు పూర్ణ చందర్, సురేందర్,సురేఖ,ధన లక్ష్మి, సుమలత, రాజకుమార్, మమత,విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదల ఆర్థిక రాజ్యాధికార సంస్థ ఇంచార్జీగా మారేపల్లి స్వామి

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**



తెలంగాణ పేదల ఆర్థిక రాజ్యాధికార సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సింగారం ప్రేమ్ కుమార్ సోమవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మారేపల్లి స్వామి సామాజిక సేవా దృక్పథాన్ని చూసి హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ గా నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఆర్థికంగా, సామాజిక, రాజకీయంగా ఎదగాలని, ప్రతి ఒక్క పేదవాడి ఎదుగుదల కోసం అందరం కలిసికట్టుగా పని చేయాలని కోరారు. ఈ సందర్భంగా మారేపల్లి స్వామి మాట్లాడుతూ తనపై నమ్మకంతో హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీగా నియమించినందుకు అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు.




## నులి పురుగుల నిర్మూలన మాత్రల పంపిణీ

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**



కోరుట్ల మండలంలోని ఐలాపూర్ గ్రామం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ నులి పురుగుల నిర్మూలన మాత్రల పంపిణీ కార్యక్రమం ఎంపీడీవో ఒడెల రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరూ నులి పురుగుల ఆల్బెండ జోల్ నివారణ మాత్రలు వేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో అంగన్వాడి సెంటర్లో మాత్రలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ధనుంజయ్, డాక్టర్ సమీనా, కోరుట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొంతం రాజం, పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు, సిబ్బంది. పాల్గొన్నారు

## ఇండియా కూటమి ఎంపీల అరెస్ట్ సరికాదు

**భీమారం/మేడిపల్లి, ప్రభాతవార్త :**



పార్లమెంటు నుండి ఈసీ కార్యాలయానికి బయలుదేరిన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున్ ఖర్గే లతో పాటుగా ఇండియా కూటమి ఎంపీల అక్రమ అరెస్టును ఉమ్మడి మేడిపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉమ్మడి రవి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఓట్ల అవకతవకలపై విపక్ష పార్టీల ఎంపీలు ఆందోళన చేపట్టారని ఆయన తెలిపారు. ఓట్ల చోరీపై రాహుల్ గాంధీ మొన్న లోక్ సభ లో ప్రశ్నించినప్పటికి అధికార పార్టీ సభ్యులు సమాధానం చెప్పలేదని ఆయన విమర్శించారు. ఇండియా కూటమి ఎంపీల తో కలిసి రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున్ ఖర్గే ఈసీ కార్యాలయానికి వెళ్తుండగా కేంద్రం లో అధికారంలో ఉన్న బీజేపీ వారిని అక్రమంగా అరెస్ట్ చేయించిందని మండిపడ్డారు. రాహుల్ గాంధీ కి దేశ ప్రజలు అండగా ఉన్నారని ఆయన తెలిపారు. అరెస్ట్ లతో బీజేపీ పతనం మొదలయిందన్నారు.

## మాల అమరవీరులకు ఘనంగా నివాళులు

**హోలియా, ప్రభాతవార్త, ఆగస్టు 11:**

మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య ఆదేశాల మేరకు అనుముల మండల మాల మహానాడు ఆధ్వర్యంలో హాలియా మున్సిపాలిటీలో మాల అమరవీరులకు సోమవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాల అమరులు పానంగి శేషయ్య, గోపతోటి నారాయణ, రెడ్డి సత్యనారాయణ లకు ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జంగాల బిక్షం, గండమల్ల జానయ్య, సాగర్ నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ రువ్వ వెంకటేశ్వర్లు, పెద్దవూర మండల అధ్యక్షులు మద్దూరు శీను, ముఖ్య నాయకులు రువ్వ అనంత రాములు, జంగాల వెంకట రాములు, మద్దెల డేవిడ్, మోటమర్రి సురేందర్, రువ్వ వినోద్ కుమార్, గండమల్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల కలెక్టరేట్‌లో అమానవీయ ఘటన

**స్పందించిన మంత్రి వడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**ఫోన్లో మెట్పల్లి ఆర్డీవో తో మాట్లాడి 24 గంటల లో సమస్య పరిష్కరించాలి**

**లేనిపక్షంలో ఈ నెల 14న ఆ గ్రామానికి వస్తానని ఆర్డిఓ తో మాట్లాడిన మంత్రి లక్ష్మణ్ కుమార్**



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రజావాణిలో సమస్య తెలిపేందుకు వచ్చిన దివ్యాంగుడిని ఒ కానిస్టేబుల్ ఈడుసుకెళ్లిన సంఘటన సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం ముత్యంపేటకు చెందిన దివ్యాంగ బాధితుడు రాజ గంగారాం గత కొన్ని ఏండ్లుగా ఇంటి ముందర రోడ్డు సమస్య పరిష్కారం కోసం పోరాడుతున్నాడు. దివ్యాంగుడు రాజ గంగారాం ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరిగిన ఎలాంటి ఫలితం లేకపోవడంతో గత సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు ఇదే విషయమై ఫిర్యాదు సమస్య పరిష్కారం కాకపోవడంతో ఈ సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేయడానికి రాగా అక్కడ ఉన్న సిబ్బంది పోలీసులు కలెక్టర్ వస్తున్నాడని దివ్యాంగు డి నీ ఏడ్చికెల్లారు. అదే సమయంలో కలెక్టర్ సత్యప్రసాద్ ప్రజావాణి హాల్లోకి వస్తు దివ్యాంగుడిని చూసుకుంటూ హాలు లోకి వెళ్లిపోయాడు. ప్రజావాని లో ఫిర్యాదు చేయడానికి వచ్చిన ప్రజలు ఒక్కసారిగా దివ్యాంగున్ని వీల్చరులు ఈడ్చుకుంటూ తీసుకెళ్లడం చూసి దిగ్భ్రాంతికి లోనయ్యారు. 24 గంటల్లో వికలాంగుడి సమస్య పరిష్కరించాలి..మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్ కు ఫోన్ లో తెలిపిన మంత్రి లక్ష్ మ్ణ్ కుమార్....జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన రాజా గంగారాం ఇంటికి వెళ్లడానికి రోడ్డు సమస్యను 24 గంటల్లో పరిష్కరించి నివేదిక సమర్పించాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి వడ్లూరు లక్ష్ మ్ణ్ కుమార్ మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్ తో ఫోన్లో మాట్లాడి మాట్లాడరు..వికలాంగుడైన రాజ గంగారం సోమవారం జగిత్యాల కలెక్టరేట్లో ప్రజావాణిలో ఫిర్యాదు చేరడాని రాగా ఈ సంఘటన విషయం తెలియగానే కలెక్టర్ ఆఫీస్ కు రావడం జరిగిందని తెలిపారు. వికలాంగుడి వివరాలు తెలుసుకొని మంత్రి లక్ష్ మ్ణ్ కుమార్ కలెక్టర్ ఆఫీసు నుండి మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్ కు ఫోన్ చేసి మల్లాపూర్ మండల్ ముత్యంపేటకు చెందిన దివ్యాంగుడైన రాజ గంగారం ఇంటికి వెళ్లి ఇల్లుకు సంబంధించిన రోడ్డు సమస్య ఉంటే పరిష్కరించాలని ఇంటికి వెళ్లాలంటే చట్టపకారం రోడ్డు అవసరమనిఈ నిబంధనలు ఉన్నాయని దానికి సంబంధించిన రోడ్డుకి ఏమైనా డబ్బులు ఖర్చు అవుతాయి అనుకుంటే ప్రభుత్వ పరంగా అందజేస్తామని ఎలాంటి సమస్య ఉన్న పరిష్కరించి 24 గంటలలో రిపోర్టు నాకు అందజేయాలని పేర్కొన్నారు ఒకవేళ సమస్య పరిష్కారం గాని పక్షంలో నేను ఈ నెల 14న స్వయంగా ఆ గ్రామానికి వచ్చి పరిశీలిస్తానని ఫోన్లో మంత్రి లక్ష్ మ్ణ్ కుమార్ ఆర్డిఒ శ్రీనివాస్ కు తెలిపారు.

# నిరుపేదలకు అన్యాయం చేయవద్దు

**కూల్చిన నిరుపేదల ఇళ్లను తిరిగి కట్టించాలి**

**డబుల్ బెడ్ రూం ఇళ్లలో మౌలిక వసతులు కల్పించాలి**



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రంలోని నూకపల్లి లో డబుల్ బెడ్ రూం కాలనీని బీఆర్ఏస్ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి సోమవారం జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ సందర్శించారునూకపెల్లి అర్బన్ హౌసింగ్ కాలనీ 2 లో ఉంటున్న నివసితులు దోమలు, పాములు, తెలు, వీధి దీపాలు, మురుగు కాలువల సమస్యల గురుంచి ఏకరువు పెట్టారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సంబంధిత అధికారుల తో, మునిసిపల్ కమిషనర్ గారి తో ఫోన్ లో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని.. వారం రోజుల తర్వాత మళ్ళీ వస్తామని.. లేకపోతె ధర్నా నిర్వహిస్తామని తెలిపారు..గతంలో మంజూరై ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు కొంత బెస్మెంట్, లెంటల్ లెవెల్, స్లాబ్ లెవెల్ వరకు నిర్మించుక్కున్న వాటిని ఇటీవల తొలగించిన వాటిని అట్టి లబ్దిదారులతో కలిసి పరిశీలించారు.. కలెక్టర్ గారు సంబంధిత అధికారులతో కలిసి లబ్దిదారులతో చర్చించి వెంటనే వారికి ఇంటి స్థలాలు, నిర్మాణానికి డబ్బులు లేదా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లో ఖాళీగా ఉన్న వాటిలో ఇవ్వాలని బి ఆర్ యస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు .కేసీఆర్ గారు అప్పటి ఐటీ మినిష్టర్ కేటీఆర్ గారు, అప్పటి ఎంపీ కవితక్క గారి సహకారం తో మంజూరైన 4500 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ వద్ద మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఇన్ని కోట్లు తెచ్చినం, అన్ని కోట్లు తెచ్చినం చెప్తున్నారు కానీ సమస్యలు అలానే ఉన్నాయి.... వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు..డబుల్ బెడ్ రూమ్ ఇల్లు లబ్ధిదారులు కేసీఆర్ గారిని గుర్తుకు తెచ్చుకొని.... మళ్ళీ ఎన్నికల్లో కేసీఆర్ గారిని గెలిపించుకుంటామని ముక్త కంఠం తో తెలియజేశారు.ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్లు దేవేందర్ నాయక్, అవారి శివాకేసరి బాబు,సమిండ్ల వాణి శ్రీనివాస్,జగిత్యాల రూరల్ అధ్యక్షులు ఆయిల్నేని ఆనంద్ రావు, జగిత్యాల అర్బన్ అధ్యక్షులు తుమ్మ గంగాధర్, పట్టణ ఉపాధ్యక్షులు వొల్లెం మల్లేశం, జగిత్యాల అర్బన్ జడ్పీటీసీ సంగెపు మహేష్ నాయకులు శీలం ప్రవీణ్,కమలాకర్ రావు మజాహిర్ రిజ్వాన్, నక్క గంగాధర్, గాజుల శ్రీనివాస్, గందే అనురాధ,రాజేందర్ ,నీలి ప్రతాప్,ప్రణయ్ భగవాన్ బాలే చందు మోహన్ తీళీళీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్యాక్స్ చైర్మన్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి అడ్లూరి

కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలో మేనేని ప్రేమలత ఇటీవల హత్యకు గురికాగా ఆమె కుమారుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు కొడిమ్యాల ప్యాక్స్ చైర్మన్ మేనేని రాజనర్సింగరావును తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్ మ్ణ్ కుమార్ సోమవారం రోజున కుటుంబాన్ని పరామర్శించి మరణానికి గల విషయాలు తెలుసుకున్నారు. చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు



గాజుల శంకర్ గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# 21 వేల మెట్రిక్ టన్నుల యూరియా అందజేశాం

**అవసరం ఉన్న ప్రతి రైతుకు యూరియా అందజేస్తాం**

**రైతులు ఆధారపడవద్దు**

**మూడు ప్రభుత్వ విభాగాల సమన్వయంతో యూరియా రైతులకు అందజేస్తున్నాం**

**ఎస్ ఆర్ ఎస్ నుండి నీరును విడుదల చేస్తాం**

**రైతాన్ గానికి సరిపోయేంత నీరు అందజేస్తాం**

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి వడ్లూరు లక్ష్మణ్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఇప్పటికే జిల్లాలో 21 వేల మెట్రిక్ టన్నుల పైననే యూరియా అందజేశామని ఇంకా అవసరం ఉన్న రైతులకు యూరియా అందజేయడానికి సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్ మ్ణ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి వర్యులు లక్ష్ మ్ణ్ కుమార్ సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. సందర్భంగా మంత్రి లక్ష్ మ్ణ్ కుమార్ మాట్లాడుతూ రైతులు ఎలాంటి అపోహాలు పెట్టుకోవద్దని వ్యవసాయ శాఖ సహకార సంఘాలు తో పాటు ఏవోలు ఏఈవోలు పిఎసిఎస్ సీఈవోలు తదితర సిబ్బందితో రైతులకు యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని అవసరం ఉన్న రైతులు యూరియా కొనుగోలు చేసుకోవాలని పేర్కొన్నారు. యూరియా కొరత ఉన్నదని ఎలాంటి అపోహాలు నమ్మవద్దని జిల్లాలో ఇప్పటికే 21260 మెట్రిక్ టన్నుల యూరియాను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో రైతులకు అందజేశామని పేర్కొన్నారు. చైనా నుండి ముడి సరుకు ఆలస్యంగా రావడం చేత యూరియా తయారీ కొంత ఆలస్యం జరిగిందని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్రం మంత్రితో మాట్లాడడంతో ఇట్టి విషయం తెలిసిందని పేర్కొన్నారు ప్రతి ఎకరాకు మూడు బస్తాల యూరియా ఇస్తున్నామని మొదటి దపా ఒక బస్తా ఇచ్చామని త్వరలో ఇంకా రెండు బస్తాలు ఇస్తామని రైతులు ఎలాంటి అపోహాలు నమ్మవద్దని అధైర్యపడవద్దని పేర్కొన్నారు జిల్లా మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఎస్సారెస్పీ అధికారులతో మాట్లాడి జిల్లాకు మీరు విడుదల చేయాలని తెలపడంతో త్వరలో ఎస్సారెస్పీ నీరు రైతాంగానికి విడుదల చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో కాలేశ్వరం కట్టడం, ఆ ప్రభుత్వ కాలంలోనే కూలడం జరిగిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో అనేక ప్రాజెక్టులు కట్టిన ఇప్పటివరకు ఒక్క ప్రాజెక్టు కూడా గీత కూడా పడలేదని పేర్కొన్నారు రైతాంగాన్ని అన్ని విధాలాగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని రైతులు యూరియా విషయంలో కానీ నీటి విషయంలో కానీ ఇతర ఏ విషయాలపై ఆపోకలు వస్తే నమ్మవద్దని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరిచాలి

**టిఎన్జీవో జిల్లా కార్యవర్గ సమావేశం**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా టీఎన్జీవో జిల్లా శాఖ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి గారి అధ్యక్షతన కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో ఉద్యోగుల ప్రధాన సమస్యలైన పెండింగ్ బిల్లులు, పెండింగ్ డిఏలు, పిఆర్సి, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు, ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ మరియు ప్రమోషన్లు వంటి వివిధ అంశాలపై చర్చించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేని గార్ల ఆధ్వర్యంలో జిల్లాలోని ఉద్యోగుల సమస్యలన్నీపరిష్కరించేందుకు సంఘం ముందుకెళుతుందని తెలిపారు.నెలకు రూ.700 కోట్ల పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని, కంట్రిబ్యూషన్ ఆధారిత ఎంప్లాయీస్ హెల్త్ స్కీంను ప్రవేశ పెడతామని చెప్పిన ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని అన్నారు.పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు ఇన్సూరెన్స్, రిటైర్మెంట్ బిల్లులు పెండింగ్‌లో ఉండడంతో ఉద్యోగులు, పెన్షనర్లు తీవ్ర ఆవేదన చెందుతున్నారన్నారు. జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలన్నీ టిఎన్జీఓ సంఘం పరిష్కరిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో సహాధ్యక్షులు ఎండి.మహమూద్, కోశాధికారి సాహెద్ బాబు, ఉపాధ్యక్షులు రవిచంద్ర,రవీందర్ సంయుక్త కార్యదర్శులు రాజేందర్, రాములు, రాజేశం, సుగుణాకర్, మధుకర్, మెట్పల్లి యూనిట్ అధ్యక్షులు శ్రీనివాస్ స్వామి, కార్యదర్శి హరి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# గోదాం అగ్నిప్రమాద ఘటనపై విచారణ

గోదాము ను పరిశీలించిన కలెక్టర్.
జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్.







**మెట్ పల్లి,ప్రభాతవార్త:** మెటుపల్లి మార్కెట్ కమిటీ ఆవరణలో గల పౌరసరఫరాల శాఖ గోదాములో ఆదివారం జరిగిన అగ్నిప్రమాద ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని అధికారులను అదేశించినట్లు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు.మెటుపల్లి పట్టణంలో ఆదివారం గన్ని సంచుల గోదాంలో జరిగిన భారీ అగ్నిప్రమాదంలో సుమారు రూ.70 లక్షల వరకు నష్టం చేకూరగా..సంబంధిత గోదాం ను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులతో కలిసి సోమవారం పరిశీలించారు.ఈసందర్భంగా గోదాంలో గన్ని సంచులకు జరిగిన అగ్నిప్రమాదం గూర్చి పూర్తి వివరాలు అధికారులను అడిగి తెలుసుకుని, పరిసర ప్రాంతాలను కలెక్టర్ పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని గన్నీ సంచుల గోడౌన్లో భారీ అగ్నిప్రమాదం సంభవించి సుమారు 9 లక్షల గన్నీలు పూర్తిగా దగ్ధమయ్యాయని,అగ్నిప్రమాదం సంభవించగానే అగ్నిమాపక సిబ్బంది, రెవెన్యూ శాఖ,పోలీసు శాఖ,పౌరసరఫరాల సంస్థ మేనేజర్, మార్కెట్ కమిటీ సిబ్బంది, మున్సిపల్ శాఖ తక్షణమే స్పందించి మంటలను అదుపులోకి తీసుకువచ్చి ఇతర విభాగాలకు వ్యాపించకుండా రక్షణ చర్యలు చేపట్టారని పేర్కొన్నారు. అగ్నిప్రమాదానికి గల కారణాలను తెలుసుకునేందుకు సంబంధిత అధికారులతో సమగ్ర విచారణ జరపాలని, భవిష్యత్తులో ఇలాంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.కాగా..ఆదివారం ఉదయం నుండి గోదాంలో ఫైర్ అధికారి కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో ఫైర్ సిబ్బంది అయిదు ఫైర్ ఇంజన్ ల సహాయంతో మంటలను అదుపులోకి తీసుకువస్తున్నారు. మంగళవారం వరకు పూర్తి స్థాయిలో గన్ని సంచులకు అంటిన అగ్ని అదుపులోకి వస్తుందని ఫైర్ అధికారి తెలిపారు.కలెక్టర్ వెంట మెటుపల్లి ఆర్డీవో శ్రీనివాస్,సివిల్ సప్లై డి.ఎం జితేంద్ర ప్రసాద్,మెట్పల్లి డిఎస్పి రాములు,కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు,మున్సిపల్ కమిషనర్ మోహన్,తహసీల్దార్ నీత,మార్కెట్ కమిటీ ఛైర్మన్ కూన గోవర్ధన్,సంబంధిత అధికారులు ఉన్నారు.

## సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి

పిఆర్టియుటిఎస్ జిల్లా అధ్యక్షులు ఆనందరావు.



**మెట్‌పల్లి,ప్రభాతవార్త:** కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని కాంగ్రేస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు (సిపిఎస్)రద్దు చేయాలని..లేదంటే పెన్షన్ విద్రోహ దినం అయిన సెప్టెంబర్ ఒకటో తేదీన పిఆర్టియు టీఎస్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా నిర్వహించబోతున్నట్లు జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు,యాల్ల అమర్నాథ్ రెడ్డి లు పేర్కొన్నారు.మెటుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ఎ.రాజేందర్ రావు పదవి విరమణ సన్మాన మహోత్సవం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో సోమవారం నిర్వహించగా..ముఖ్యఅతిథిగా జిల్లా ఉపాధ్యాయ నేతలు హాజరయ్యారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని,కేంద్ర ప్రభుత్వ మెమో నెంబర్ 57 ,58 లను అనుసరించి 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈసందర్భంగా రాజేందర్ రావు సేవలను కొనియాడి, ఆయనను ఘనంగా సన్మానించి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, మండల విద్యాధికారి మేకల చంద్రశేఖర్,ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు మధు చంద్ర, మండల శాఖ అధ్యక్షులు బాలకిషన్, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు గణేష్,చిన్నయ్య,రాష్ట్ర ఉపాధ్యక్షులు వేణుగోపాల్,బ్లాక్,పట్టణ కాంగ్రేస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి,జెట్టి లింగం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలకు టౌన్ సిఐ కరుణాకర్ కు ఆహ్వానం

**జమ్మికుంటహుజూరాబాద్, ప్రభాత వార్త:** హుజురాబాద్ పట్టణంలోని స్థానిక టౌన్ పోలీస్ స్టేషన్ లో ప్రబోధా సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటి సభ్యుల ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణంలోని విద్యానగర్ కాలనీలో టెట్రా స్కూల్ ఆవరణంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఆగస్టు నెల శనివారం 16 వ తేది వరకు శ్రీకృష్ణుని పూజా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. అనంతరం 19వ తేది మంగళవారం ఊరేగింపు నిర్వహిస్తున్నట్లుగా వారు తెలిపారు. ఈ వేడుకలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను హుజురాబాద్ టౌన్ సిఐ కరుణాకర్ ఆవిష్కరించారు. కమిటి నిర్వాహకులు, సభ్యులు అందరూ కలసి వారిని ముఖ్య అతిథిలుగా రావాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సమితి ఇందూ జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటి అధ్యక్షులు బాణాల రవీందర్ రెడ్డి, సభ్యులు సతీష్ చారి, గోపికృష్ణ, తిరుపతి, సంతోష్, శ్రీదేవి, రాధిక పాల్గొన్నారు.



## చెరువుగట్టు ప్రాథమిక పాఠశాలకు సౌండ్ బాక్స్ అందజేత...

*నార్కట్పల్లి ప్రభాతవార్త ఆగస్టు 11*

చెరువుగట్టు ప్రాథమిక పాఠశాల విద్యార్థుల విజ్ఞప్తి మేరకు సౌండ్ బాక్స్ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు విద్యార్థులకు మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి. చేతుల మీదుగా అందజేశారు.ఈ మైక్ బాక్స్ను చెరువుగట్టు మాజీ సర్పంచ్ మల్గ బాలకృష్ణ మరియు దాసోజు శంకరాచారి (కోటి) దాతలుగా నిలిచారు.ఈ సందర్భంగా రేగట్టే మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల శ్రేయస్సు కోసం ఎల్లప్పుడూ తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.దాతలు మాట్లా డుతూ విద్యార్థుల అభివృద్ధి కోసం అవసరమైన ఏ సహాయం కావాలన్నా భవిష్యత్తులోనూ అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఉపాధ్యా యులు, గ్రామ ప్రజలు దాతల దాతృత్వాన్ని అభినందించారు.సౌండ్ బాక్స్ పాఠశాలలో సాంస్కృతిక, విద్యా కార్యక్రమాలు, జాతీయ పండుగలు, సైన్స్ ఫేర్స్ వంటి సందర్భాల్లో ఉపయోగపడనుందని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. విద్యార్థులు కొత్త పరికరం అందుకున్నందుకు ఆనందం వ్యక్తం చేశారు...ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లితండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

# మెట్‌పల్లి వార్త



## యూరియా కోసం బారులు తీరిన రైతులు

తెల్లవారుజామున 4 గంటల నుండే
గోదాం వద్ద పాసుపుస్తకాల సీరియల్.



**మెట్‌పల్లి,ప్రభాతవార్త:** యూరియా కొరత లేదని ఓ వైపు ప్రభుత్వం ప్రకటన..మరో వైపు యూరియా కోసం రైతులు తెల్లవారు జామున 4 గంటలనుండే పాసుపుస్తకాల జిరాక్స్ కాపీలు లైన్ ఉంచి..రైతులు బారులు తీరిన ఘటన మండలంలోని ఆత్మకూర్ పిఏసీఎస్ గోదాం వద్ద సోమవారం చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే.. మెట్ల చిట్టాపూర్ సహకార సంఘం పరిధిలోని ఆత్మకూర్ లో గోదాం వద్ద ఒక్క లారీ లో 340 సంచుల యూరియా వచ్చిందని రైతులకు తెలియడంతో..రైతులు గోదాం వద్ద బారులు తీరారు. కాగా జూన్ నుండి ఒక్క యూరియా బస్తా తీసుకోని వాళ్లకు మాత్రమే ఎకరాకు ఒక బస్తా చొప్పున రైతులకు పంపిణీ చేశారు.వచ్చినవి 340 యూరియా బ్యాగులు అయితే సుమారు 400మంది రైతులు యూరియా కోసం వేచి ఉండగా..మిగతా 200 మంది యూరియా దొరకక వెనుతిరిగి పోయారు.యూరియా పంపిణీ లో పారదర్శకత పాటిస్తూ.. పక్కదారి పట్టకుండా యూరియా పంపిణీ చేయాలని రైతులు వేడుకుంటున్నారు.

## ఆటల తోనే మానసిక ఉల్లాసం

సీనియర్ సివిల్ జడ్జ్ నాగేశ్వర్ రావ్



**మెట్ పల్లి టౌన్ ప్రభాత వార్త** ఆటలతో మానసిక ఉల్లాసం కలుగుతోందని మెట్ పల్లి సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు అన్నారు. సోమవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న ఆటలపోటిల్ని జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్ తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిరంతరం వృత్తిలో బిజీగా ఉండే న్యాయవాదులు ఆటలు ఆడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, అసిస్టెంట్ గవర్మమెంట్ ప్లీడర్ అబ్దుల్ హఫీజ్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, క్రీడా కార్యదర్శి బిగుల్లా శంకర్, సంయుక్త కార్యదర్శి గజేల్లి రాందాస్, ట్రెజరర్ పడిగేలా శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు ఆకుల మానస, మన్నె గంగాధర్, గురిజెలా గోపి మరియు బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి నివాళులర్పించిన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

నల్గొండ రూరల్ ఆగస్టు 11, ప్రభాతవార్త:నల్గొండ మండలం చందనపల్లి గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ పండుగ లింగయ్య కుమారుడు పండుగ శ్రీను సోమవారం అనారోగ్యంతో బాధపడుతూ అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న సిపిఎం మండల కమిటీ నాయకుల ఆధ్వర్యంలో వారి నివాసానికి వెళ్లి ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గంగుల యాదయ్య, నాగరాజు, సైదులు తదితరులున్నారు.

## అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి

కలెక్టర్ సందీప్ కుమార్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి స్వీకరించే దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అర్జీలు స్వీకరించారు. అనంతరం ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణికి మొత్తం 114 దరఖాస్తులు స్వీకరించారు.కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, డీఆర్డీఓ శేషాద్రి జడ్పీ సీఈవో వినోద్ కుమార్, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## జాతీయ స్థాయిలో అవార్డు రావడం సంతోషం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



జాతీయ స్థాయిలో ఆత్మనిర్భర్ సంగతన్ అవార్డు మండల ఆదర్శ మహిళా సమాఖ్యకు రావడం చాలా సంతోషంగా ఉందని అధ్యక్షురాలు కట్ట సౌమ్య శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం ఆమె మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల సభ్యులకు సకాలంలో రుణాలను అందించడము, రుణాల రికవరీ,మహిళా సంఘ సభ్యులకు భీమా కల్పించడం, వివిధ వ్యాపార రంగాలలో ఆర్థిక అభివృద్ధి సాధించడంలో ఆదర్శ మండల మహిళా సమైక్య చేసిన కృషి అమోఘం అన్నారు. ప్రతినిత్యం సంఘ అభివృద్ధి ధ్యేయంగా మహిళలు అభివృద్ధి సాధించడంలో సిబ్బంది చేస్తున్న కృషి ఎనలేనిది అన్నారు. మహిళా సంఘాల తరపున సంఘ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై ఆగస్టు 14న ఢిల్లీలో కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి,ప్రధాని నరేంద్ర మోడీ సమక్షంలో మాట్లాడానికి అవకాశం దక్కడం అదృష్టమని ఆమె పేర్కొన్నారు.ప్రధాని మోడీ చేతుల మీదుగా మండల సమాఖ్య అవార్డు అందుకుంటుందని తెలిపారు.

## సహకార సంఘంలో అక్రమాలపై విచారణ జరపాలి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



ఇల్లంతకుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గన్నారం నర్సయ్య డిమాండ్ చేశారు.సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కొంతకాలంగా ఇల్లంతకుంట సహకార సంఘంలో అక్రమాలు జరుగుతున్నాయని పలుమార్లు పై అధికారులకు ఫిర్యాదు చేసిన స్పందించలేదన్నారు.గత కొన్ని సంవత్సరాలుగా సహకార సంఘం ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు సెంటర్లలో అక్రమాలు జరుగుతున్నాయని,వాటిపై పూర్తి విచారణ చేసి దోషులను శిక్షి ంచాలని పలుమార్లు విజ్ఞప్తి చేసిన సహకార అధికారులు ఎలాంటి విచారణ జరగకుండా కాలయాపన చేస్తు న్నారని విమర్శించారు.గత రెండు మాసాల క్రితం సహకార సంఘం కొనుగోలు మరియు వచ్చిన కమీషన్ మరియు గన్ని బ్యాగుల సమాచారం పై జిల్లా పౌరసరపరుల శాఖ అధికారికి సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేయగా, మూడు సంవత్సరాల కాలంలో సుమారు 80 లక్షల పై చిలుకు రూపాయల గన్ని సంచులు మాయమైనట్లు లెక్కల్లో చూపెట్టారని పేర్కొన్నారు. ప్రతి సెంటర్లో సుమారు ముగ్గురు నుండి ఐదుగురు సిబ్బంది పని చేస్తారని, ఆ పని చేసే తాత్కాలిక ఉద్యోగులు వడ్ల కొనుగోలు సెంటర్లో ఏదైనా గన్నీ సంచులు కానీ టార్పాలిన్ కవర్లు కానీ కాంట బాట్లు కానీ దొంగిలించబడితే వారి జీతం నుండి రికవరీ చేసిన తర్వాతనే మిగతా డబ్బులు వారికి గౌరవ వేతనంగా చెల్లించాలని తెలిపారు.ఇంత పకడ్బందీగా పనిచేసే సిబ్బంది ఉన్నప్పుడు యిన్ని లక్షల విలువ చేసే గన్నీ ఎలా మాయమైందో దీనిపై పూర్తిస్థాయి విచారణ చేసి దోషులను శిక్షి ంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఒక గన్నీ బ్యాగు లెక్క చూసుకుంటేనే లక్షలాది రూపాయలు మాయమయ్యాయని,ఇంకా మిగతా ఫెర్టిలైజర్ గానీ, సిబ్బంది వేతనాలు, కొనుగోలు సెంటర్లో ఇంకా ఎన్ని లీలలు జరిగాయో తెలియాలని అన్నారు. గత ఏడు సీజన్లకు సంబంధించి సమాచారం మాత్రమే వచ్చిందని అధికారులువివరించారని సూచించారు. పూర్తి సమాచారం వచ్చిన తర్వాత జిల్లా కలెక్టర్ మరియు సహకార రాష్ట్ర కమిషనర్ కి ఫిర్యాదు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఇప్పటికైనా సహకార జిల్లా అధికారులు స్పందించి ఇల్లంతకుంట సహకార సంఘం లో జరుగుతున్న అక్రమాలపై పూర్తి విచారణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.లేని పక్షంలో సహకార సంఘం ముందు రైతులతో ధర్నా కార్యక్రమం చేస్తామని ఆయన హెచ్చరించారు.

## యూరియ కోసం బారులు తీరిన రైతులు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



మండలములో యూరియ కొరత ఏర్పడటంతో అన్నదాత ఇబ్బందులు పడుతున్నాడు.మండలములో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో తక్కువ ధరకు యూరియా బస్తాలు లభిస్తాయనే ఉద్దేశముతో ఉదయాన్నే రైతులు నానా ఇబ్బందులు పడుతూ సంఘాల వద్దకు చేరుకుంటున్నారు. కాని తీరా సహకార సంఘాల్లో బస్తాలు లేకపోవడముతో గత్యంతరం లేక దుకాణ దారుల వద్ద అధిక ధరకు కొనుగోలు చేస్తున్నారు. ఇదే అదనుగా భావించి షాపు యజమానులు అందిన కాడికి దోచుకుంటున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఒక్కొక్క బస్తాపై 50 రూపాయలు అధికంగా తీసుకుంటున్న అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు యూరియాను అధిక ధరలకు అమ్ముతున్న షాపు యజమానులపై చర్య తీసుకోని,సకాలములో యూరియా అందేలా చూడాలని మండల రైతులు కోరుతున్నారు.

## నులి పురుగు నివారణ మందుల పంపిణీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల పరిధిలోని నర్మాల టిజిఎస్ డబ్ల్యుఆర్ఎస్ జెసి కళాశాలలోని విద్యార్థినులకు సోమవారము నులిపురుగుల నివారణ మందులను పంపిణీ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ సృజన ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాలలోని పలువురు విద్యార్థులకు నివారణ మందులు అందజేశారు. ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపడానికి మందులు అత్యంత అవశ్యకమని ప్రిన్సిపాల్ ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాధిక, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ సరిత, అరుణ, వైద్యులు అఖిల్, ఫార్మసిస్ట్ పవిత్ర హెల్త్ సూపర్వైజర్ రమాదేవి, ఏఎన్ఎం శిరీష లతోపాటు ఆశా వర్కర్లు అధ్యాపక బృందం పాల్గొన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి



ఆధ్వర్యంలో కళాశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు నులి పురుగు మందులు పంపిణీ చేశారు. దాదాపు 160 మంది విద్యార్థులకు నులిపురుగుల( ఆల్బెండజోల్) మాత్రలు అందజేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, అధ్యాపక బృందం ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు

## శాస్త్ర వేత్తల బృందం క్షేత్ర స్థాయి పర్యటన

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్ర, కరీంనగర్ మరియు వ్యవసాయ పరిశోధన స్థానం ఆధ్వర్యంలో శాస్త్రవేత్తల బృందం సోమవారం క్షేత్ర స్థాయి పర్యటన చేశారు.మండల వ్యవసాయ అధికారి సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని గాలిపల్లి,నర్సక్కపేట,పొత్తూరు గ్రామాలలో రైతులు సాగు చేస్తున్న ప్రత్తి మరియు వరి పంటలను పరిశీలించారు. ప్రత్తిలో ఆకుమచ్చ మరియు రసం పీల్చే పురుగుల ఉధృతిని,ఆకుమచ్చ తెగుళ్ల ను గుర్తించారు.నివారణ చర్యల గూర్చి రైతులకు వివరించారు. అదే విధంగా వరిలో ప్రధానంగా వచ్చే మొగి పురుగు లక్షణాలను శాస్త్రవేత్తలు రైతులకు వివరించారు. మొగి పురుగు నివారణకు చేపట్టవలసిన చర్యలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శాస్త్ర వేత్తలు రాంప్రసాద్, కోఆర్డినేటర్ బి హరికృష్ణ, మదన్ మోహన్ రెడ్డి,ఉషా రాణి,మండల వ్యవసాయ విస్తరణ అధికారి అర్చన,లలిత మరియు విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.



## గీత కార్మికుల ఎక్స్ గ్రేషియా విడుదల చేయాలి

భువనగిరి రూరల్ ఆగస్టు 11 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత కార్మికుల సంక్షేమం విషయంలో నిర్లక్ష్యంగా వ్యవరిస్తుందని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి రమణ అన్నారు. జిల్లా కేంద్రంలోని వైయస్సార్ గార్డెన్లో సోమవారం కల్లు గీత కార్మిక జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ గీత కార్మిక వృత్తిలో ప్రమాదాలకు గురై మరణించిన 710 మందికి ఎక్స్ గ్రేషియా మంజూరైన 12 కోట్ల 60 లక్షలు సంవత్సరం గడిచినా లబ్ధిదారులకు లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్న ఎక్స్గ్రేషియా డబ్బులు విడుదల చేసి బాధిత కుటుంబాలకు ఆర్థిక భరోసా కలిగించాలని అన్నారు. భువనగిరి జిల్లాలోని నందనంలో గీత కార్మికుల ఉపాధి అవకాశాలు పెరగడానికి నిర్మించిన నీరా కేంద్రాన్ని తక్షణమే ప్రారంభించాలని, గీత కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ..

## ఒకే కుటుంబం ఓట్లు ఒకే వార్డులో.

.. బొమ్మలరామారం ఆగస్టు 11 ప్రభాతవార్త

: ఒకే కుటుంబం ఓట్లు ఒకే వార్డులో వచ్చే విధంగా ఎన్నికల అధికారులు ఏర్పాటు చేశారు. దాంట్లో భాగంగా ప్రతి మండలంలో ఒక గ్రామ పంచాయతీని ఓట్ల సవరణ చేశారు బొమ్మలరామారం మండలంలోని 35 గ్రామపంచాయతీలలో 284 వార్డులు 30,569 ఓట్లు ఉండగా గతంలో కొత్తగా నమోదైన ఓట్లు గ్రామపంచాయతీలోని పదవ వార్డులో వారు ఓటు హక్కు ఉంటుందే అలా కాకుండా నేడు కుటుంబంలో కొత్తగా వచ్చిన ఓట్లకు అదే వార్డులో వచ్చే విధంగా ప్రణాళిక సిద్ధం చేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల భూమి పూజ

### పాల్గొన్న మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

*జగిత్యాల రూరల్ ప్రభాతవార్త*

జగిత్యాల మండలం రూరల్ రఘురాములకోట తిమ్మాపూర్ జాభితపూర్ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భూమి పూజలో పాల్గొన్న మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ గత దశాబ్ద కాలం టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో గృహ నిర్మాణ కార్యక్రమాన్ని పూర్తిగా నిర్వీర్యం అయిందని గతంలో 2004 2014 మధ్య కాలంలో ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో వైస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉండగా రాష్ట్రంలో ఎక్కడ అయిన నిరుపేద వర్గాలు ఇల్లు లేని వారికి రాజకీయాలకు అతీతంగా స్యాచిరేషన్ ప్రాతిపదికన అందరికీ ఇళ్లు వచ్చే విదంగా కార్యక్రమాన్ని అమలు చేసిందన్నారు గత ప్రభుత్వ హయాంలో ఇండ్ల నిర్మాణ కార్యక్రమం ప్రకటనలకే పరిమితం అవడం తప్ప ఎక్కడ కూడా ఆచరణకు నోచుకోలేదన్నారు రాష్ట్రంలో తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వాస్తవంగా గత ప్రభుత్వం 3 లక్షలు ఇస్తామని వాటితోపాటు 3 లక్షల మంజూరు పత్రాలు ఇచ్చిన అవి కూడా అమలు కాలేదన్నారు



తెలంగాణ రాష్ట్రంలో పెరిగిన నిర్మాణ వ్యయాన్ని పరిగణలోకి తీసుకొని 3 లక్షల స్థానంలో 2 లక్షలు పెంచి 5 లక్షలు మంజూరు ఇవ్వడం జరిగిందని 5 లక్షలతో మొదటి విడతలో 3500 ఇండ్లు నిర్మాణం చేపట్టామన్నారు రాష్ట్రంలో 4 లక్షల ఇండ్లు వస్తాయని ఇది కేవలం ఆరంభం మాత్రమే దశలవారీగా ఇండ్లు లేని వారికి ఇండ్ల నిర్మాణ కార్యక్రమం జరుగుతుంది 5 సంవత్సరాలలో అందరినీ ఒక ఇంటివారిని చేయాలని సంకల్పంతోని ప్రభుత్వం ముందుకు పోతుందన్నారువచ్చే ఐదు లక్షలు నిర్మాణాత్మకంగా ఆర్భాటాలకు పోకుండా ప్రభుత్వం ఇస్తున్న 5 లక్షల రూపాయలతో ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని ప్రభుత్వ పథకాన్ని వినియోగించుకోవాలి అన్నారు గత దశాబ్ద కాలంలో రేషన్ కార్డు ప్రక్రియ మంజూరు కాలేదన్నారుకాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేషన్ కార్డు లేని ఎవరు అయిన గాని అర్హత ప్రాతిపదికన మంజూరు చేయడం జరిగింది అని గత ప్రభుత్వం బియ్యం పంపిణీ చేస్తే అమ్ముకునేవారు కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మనం తినే రకంగా బియ్యం ఉండాలి అని సన్న బియ్యం పంపిణీ చేస్తూ రాష్ట్రంలో ఎక్కడ లేని విదంగా సన్న బియ్యం పంపిణీ చేపట్టడం జరిగిందన్నారు గృహ అవసరాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యం మహిళలకు ఉచిత రవాణా 500 రూపాయలకే గ్యాస్ పంపిణీ దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టే సంక్షేమ కార్యక్రమాలు ఏవైనా అర్హత కలిగిన వారందరికీ కల్పించాలని లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు పోవడం జరుగుతుంది అని తెలిపారు వారి వెంట. కాంగ్రెస్ పార్టీ మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గాజంగి నందన్న జున్ను రాజేందర్ శ్రీ రాముల గంగాధర్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు స్వామిరెడ్డి మరిశెట్టి లక్ష్మణ్ మునిందర్ రెడ్డి మెరుగు లక్ష్మణ్ ధర్మన్న రాజశేఖర్ యగాళ్ల మల్లేశం రవీందర్ నీలం నర్సయ్య గంగాధర్ సతీష్ వెంకటేష్ విజయ్ రాములు లక్ష్మీనారాయణ ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితర నాయకులు పాల్గొన్నారు

## జగిత్యాల వార్త

## ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలు

*జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:*

జిల్లాలోని నిరుద్యోగ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు ఈ నెల 13 న జగిత్యాల జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారిణి సత్తమ్మ తెలిపారు. అసక్తి గల నిరుద్యోగ అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన లారీ మహిళ మృతి

*జగిత్యాల రూరల్ ప్రభాతవార్త*

జగిత్యాల మండలం రూరల్ చలిగల్ గ్రామంలోని మెయిన్ రోడ్డు వద్ద ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న మహిళ ను కోరుట్ల వైపు నుండి జగిత్యాల వైపు వస్తున్న ఏపీ 07 టి యు 2819 నెంబర్ గల లారీ ద్విచక్ర వాహనాన్ని వెనుక నుండి ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న జగిత్యాల పట్టణానికి చెందిన కొమ్ముల వజ్ర అనే మహిళకు నడుము పైభాగం నుండి లారీ వెళ్లడంతో తీవ్ర గాయాలయ్యాయి స్థానికులు స్పందించి ఆమెను హుటాహుటీన జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించే సమయంలో మృతి చెందింది లారీ డ్రైవర్ నిరక్ష్యంగా నడపడం వల్లే ఈ ప్రమాదం చోటు చేసుకుందని మృతురాలి తమ్ముడు కొమ్ముల బుచ్చిరెడ్డి జగిత్యాల రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇసుక స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయాలి

### కలెక్టర్ సత్యప్రసాద్ కు లేఖ రాసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*



జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇసుక స్టాక్ పాయింట్ ను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు మాజీ మంత్రి జీవన్ రెడ్డి సోమవారం లేఖ రాశారుఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూజగిత్యాల జిల్లా కేంద్రానికి సమీపాన నదులు ఇసుక రీచ్ లు లేకపోవుటానికితోడు గతంలో జిల్లా కేంద్రంలో ధరూర్ క్యాంప్ రామాలయం సమీపాన నిర్వహింపబడుతున్న ఇసుక స్టాక్ పాయింట్ దాదాపు గత 3 సంవత్సరాల నుండి నిలిపివేయడంతో భవన నిర్మాణ రంగానికి కాని ఇతరత్ర కాని ఇసుక అందుబాటులో లేక వినియోగదారులు పడుతున్న ఇబ్బందులు వలన తిరిగి జగిత్యాల జిల్లా కేంద్రంగా ఇసుక స్టాక్ పాయింట్ ఏర్పాటు నిమిత్తం ఎస్సారెస్పీ పంపిణీ కాలువ ధర్మశాల పక్కనే ఎండోమెంట్ స్థలంలో ఏర్పాటు చేయబడేవిధంగా కలెక్టర్ కి విజ్ఞప్తి చేయగా కలెక్టర్ సమన్వయంతో ఎండోమెంట్ మైనింగ్ డిపార్ట్మెంట్ మూడు లక్షల లీస్ అమోంట్ తో ఐదు సంవత్సరాల వరకు నిర్వహణ ఒప్పందం కుదుర్చుకోవడం సమస్యకు పరిష్కారం లభించటం సంతోష కరమని తెలిపారు. ఇసుక స్టాప్ పాయింట్ అందుబాటులోకి వచ్చే విధంగా వెనువెంటనే ఆరంభించే విధంగా మైనింగ్ డిపార్ట్మెంట్ తో సమ్మతించేలా చేసి త్వరితగతిన ఆరంభించేలా తగు చర్యలు చేపట్టగలరని కోరారు

## సజ్జపై నుండి పడి వ్యక్తి మృతి

*సారంగాపూర్ ప్రభాత వార్త:*

పెంబట్ల గ్రామం లో డిష్ కేబుల్ వైర్ సరి చేస్తున్నపుడు ప్రమాదవశత్తు సజ్జ పై నుండి పడి వ్యక్తి మృతి చెందినట్లు మండల ఎస్సై గీత తెలిపారు పోలీసుల కథనం ప్రకారంజగిత్యాల పోచమ్మ వాడకు చెందిన పల్లికొండ మహేష్ అను ఆతను ప్రైవేట్ డిష్ కేబుల్ వర్కర్ గా పనిచేస్తూ సోమవారం పెంబట్ల గ్రామంలోని చొప్పరి రాజేందర్ అను అతని యొక్క ఇంటిలో డిష్ వైర్ రిపేర్ చేయుటకు ఇంటి పైకి ఎక్కి కిటికీ బయట వైపు ఉన్న సజ్జ పైన అజాగ్రత్తగా నిలుచుని ఉండి రిపేర్ చేస్తుండగా మహేష్ నిల్చుని ఉన్న సజ్జ విరిగి మహేష్ కింద పడిపోవడంతో తల తగలడం వలన బలమైన రక్త గాయం కాగా 108 అంబులెన్స్ లో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డాక్టర్ పరీక్షించి చనిపోయినారని నిర్ధారించినట్లు తెలిపారు అతని భార్య పల్లికొండ సంధ్యారాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై గీతా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

## నూతన డిగ్రీ కళాశాల మంజూరుకై వినతి పత్రం

*కొడిమ్యాల, ప్రభాతవార్త:*

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు బండ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో మండలంలో నూతన డిగ్రీ కళాశాల మంజూరుకై తహసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐ కరుణాకర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి మాట్లాడుతూ మండలంలోని 24 గ్రామపంచాయతీలలో క్షేత్రస్థాయిలో పార్టీ నిర్మాణానికి ఆయా గ్రామాల్లోని బీజేపీ కార్యకర్తలు జిల్లా నాయకులతో కలిసి ప్రజల వద్దకు వెళితే కొడిమ్యాల మండలంలో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థిని విద్యార్థులు ఉన్నత చదువులకై డిగ్రీ చదువు నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని వారికి సరైన సౌకర్యాలు లేవని ముఖ్యంగా బస్సు సౌకర్యం లేదని గ్రామాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు కళాశాలలకు సరైన సమయంలో చేరుకోవడంలో ఎన్నో సమస్యలు తలెత్తుతున్నాయని తెలియజేసినట్లు తెలిపారు. ఇలా ఉన్నత చదువులకై ఇతర మండలాలకు జిల్లా కేంద్రానికి వెళ్లడానికి తమ పిల్లలు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని సరైన సౌకర్యాలు లేక ప్రైవేటు వాహనాలకు అధిక ఖర్చులు వెచ్చించి కళాశాలలకు వెళ్లాల్సి వస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు మండల బిజెపి పార్టీ దృష్టికి తీసుకొచ్చినట్లు వినతి పత్రంలో తెలియజేశారు. మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తే మండలంలోని 24 గ్రామ పంచాయతీల విద్యార్థిని విద్యార్థులకు అదేవిధంగా మండలానికి దగ్గర్లో ఉన్న ఇతర మండలాల గ్రామాల విద్యార్థులకు ఉన్నత చదువులకై ప్రభుత్వం ద్వారా సహకరిస్తే విద్యార్థుల భవిష్యత్తుకు మేలు జరుగుతుందని తెలిపారు. మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసే విధంగా ప్రత్యేక చొరవ తీసుకొని కళాశాల ప్రారంభం చేయాలని మండల భారతీయ జనతా పార్టీ నాయకులు కోరారు. లేనిపక్షంలో కళాశాల మంజూరు విషయంలో జాప్యం చేస్తే పార్టీ ఆదేశాల మేరకు ప్రభుత్వంపై పోరాటం చేస్తామని మండల అధ్యక్షులు నరసింహారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ శ్రీనివాస్ రెడ్డి, కొడిమ్యాల తాజా మాజీ సర్పంచ్ మమత నరసింహారెడ్డి, నమిలకొండ ఉపసర్పంచ్ శ్రీనివాస్, జిల్లా నాయకులు వడ్లకొండ బుచ్చి రాములు, బిసి మోర్చా అధ్యక్షులు సాయిబాబా, ఎస్సీ మోర్చా అధ్యక్షులు శంకర్, బీజేవైఎం ఉపాధ్యక్షులు గంగవర్ధన్, నాయకులు మహేందర్, తిరుపతి, అఖిల్, అనిల్, బీజేవైఎం సెక్రటరీ అంజి, పల్లె రాంగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## పోలీసు విజిబుల్ నిబంధనలు పాటించాలి

### జగిత్యాల డిఎస్పి రఘు చందర్



*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

పోలీసు విజిబుల్ విధానాన్ని పాటించాలని జగిత్యాల డిఎస్పి రఘుచందర్ పోలీస్ సిబ్బందికి సూచించారు. జగిత్యాల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను జగిత్యాల డిఎస్పి డి రఘుచందర్ సోమవారం తనిఖీ చేశారు. వార్షిక తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ సందర్శించిన డీఎస్పీ ఆవరణను, రికార్డులను పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశ్, వారి సిబ్బందికి ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో పాటించవలసిన జాగ్రత్తలను, ట్రాఫిక్ పాయింట్లలో తీసుకోవలసిన జాగ్రత్తలు, విజిబుల్ పోలీసింగ్ సంబంధించి సూచనలు చేశారు.ఈ వార్షిక తనిఖీలో డీఎస్పీ వెంట టౌన్ సిఐ కరుణాకర్ ఉన్నారు.

## పురాతనమైన గుట్టను ధ్వంసం చేయవద్దు

### మాజీమంత్రికి వినతి

*జగిత్యాల రూరల్ ప్రభాతవార్త*



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇంద్ర భవన్ లో ఇందిరా భవన్ లో హన్మజీపేట్ గ్రామస్తులు సోమవారం రోజున మాజీ మంత్రి జీవన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి తమ ఊరు గుట్టను ధ్వంసం చేయకుండా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందించారు హన్మజీపేట్ గ్రామంలోని సర్వేనెంబర్ 596 లోగల గుట్ట పురాతనమైనదని తమ గ్రామంలో పశువులకు జంతువులకు ఇతర జీవులకు ఈ గుట్టనే జీవనాధారంగా ఉందని ఇలాంటి గుట్టకు ఆన్ లైన్ టెండర్ నిర్వహిస్తున్నారని మట్టి త్రవ్వకం మొదలు పెడితే సంపద కూలిపోవడంతో పాటు పర్యావరణం పాడవుతుందని పర్యవరణం కోసం తవ్వకాలు నిలిపివేయాలని కోరారు సానుకూలంగా స్పందించిన జీవన్ రెడ్డి మాట్లాడుతూ గుట్టలు సంపదగా ఆస్థులుగా భావించాలని పర్యావరణంతో పాటు మట్టి అవసరమే కాని దానికి గుట్టలు తవ్వడమే మార్గం కాదన్నారు వరద కాలువ మట్టి దశాబ్ద కాలం వాడిన తరగని మట్టి ఉందన్నారు ఈ అంశాన్ని అధికారుల దృష్టికి తీసుకుళ్తానని గ్రామస్తులకు జీవన్ రెడ్డి హామీ ఇచ్చారు

# పకడ్బందీ ప్రణాళికతో కరీంనగర్ అభివృద్ధి

◆మానేరు రివర్ ఫ్రంట్ పనులు పూర్తి చేస్తాం

◆శాతవాహన యూనివర్సిటీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

◆మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

పకడ్బందీ ప్రణాళికతో కరీంనగర్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని,ఒక మోడల్ గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు శాసన సభ వ్యవహారాలశాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు.సోమవారం కరీంనగర్ లోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పక్కన సుడా వాణిజ్య భవన సముదాయ నిర్మాణం,ఐడిఎస్ఎంటి షాపింగ్ కాంప్లెక్స్ ఆధునీకరణ పనులకు మంత్రి శ్రీధర్ బాబు,ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో కలిసి శంకుస్థాపన



చేశారు. దాదాపు 4.79 కోట్లతో మౌలిక వసతుల కల్పన,ఆధునీకరణ పనులు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మీడియాతో మాట్లాడుతూ కరీంనగర్ నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడానికి ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తున్నామన్నారు.నాలుగు కోట్లతో సుడా వాణిజ్య భవన నిర్మాణాన్ని చేపడుతున్నామని తెలిపారు.ప్రస్తుతం రెండు కోట్లు మంజూరు అయ్యాయని, వాటితో పనులు చేపడుతున్నామని తెలిపారు.ఐడిఎస్ఎంటి షాపింగ్ కాంప్లెక్స్ పనులు 79 లక్షలతో చేపడుతున్నామని అన్నారు. అభివృద్ధి పనులకు సంబంధించిన పనులు నాణ్యతతో చేపట్టేలా అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ జరపాలని సూచించారు. పనులు వేగవంతంగా చేపట్టి త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు.అధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో నగరంలో మిగిలిపోయిన పనులకు ఒక ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని,ఆ పనులు వేగవంతంగా పూర్తయ్యేలా చూస్తామన్నారు. అదేవిధంగా కరీంనగర్ కు తలమానికంగా నిలిచే మానేర్ రివర్ ఫ్రంట్ పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.కరీంనగర్ శాతవాహన యునివర్సిటీ లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఏర్పాటు చేసిన గ్రూపులతోనే యూనివర్సిటీ కొనసాగిందని,తమప్రభుత్వం వచ్చాక శాతవాహన యూనివర్సిటీ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్, మాజీ ఎమ్మెల్యేలు ఆరెపల్లి మోహన్, మృత్యుంజయం,జిల్లా అధికారులు,మాజీ కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి

అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే తెలిపారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణికి అదనపు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజల ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటవెంటనే పరిశీలించి వాటిని పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణి ఫిర్యాదులను పెండింగ్లో పెట్టవద్దని, వాటికి సంబంధించిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 231 ఫిర్యాదులు వచ్చాయన్నారు. వాటిపై ప్రత్యేక దృష్టిచాలన్నారు.తెలంగాణ యువతకు ప్రభుత్వం కల్పిస్తున్న అత్యాధునిక నైపుణ్యం శిక్షణ సంస్థలు (ఏటీసీలు) సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్, అధికారులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం : నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ

కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

01 నుండి 19 సంవత్సరాల వయస్సు కలిగిన వారందరికీ తప్పనిసరిగా నులి పురుగుల నివారణ మాత్రలు వేయించాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. విద్యార్థులు పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. సోమవారం జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ లోని సుభాష్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా అధికారులతో కలిసి పాఠశాలకు చెందిన బాలబాలికలకు నులి పురుగుల నిర్మూలన కోసం ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 01 19 వయస్సు కలిగిన బాలబాలికలకు నులి పురుగుల నివారణ మాత్రలు వేయాలని సూచించారు. ఏ ఒక్కరు కూడా తప్పిపోకుండా అందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేసేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అన్ని పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీలలో



పిల్లలకు ఈ మాత్రలు వేసుకునేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలనీ, విద్య, వైద్యారోగ్య శాఖల అధికారులను ఆదేశించారు. ఒకవేళ ఏదైనా కారణాల వల్ల ఎవరైనా తప్పిపోతే,మలి విడతగా చేపట్టే కార్యక్రమంలో తప్పనిసరిగా వారికి ఆల్బెండజోల్ మాత్ర వేసేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమం నూటికి నూరు శాతం విజయవంతమయ్యేలా వైద్య, విద్యా శాఖతో పాటు ఐసీడీఎస్, సంక్షేమ శాఖల అధికారులు అంకితభావంతో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. నులి పురుగుల వల్ల పిల్లల ఎదుగుదల లోపించడం,మందబుద్ధి, రక్తహీనత,చదువుపై ఏకాగ్రత కోల్పోవడం వంటి రుగ్మతలకు లోనవుతారని అన్నారు. దీనిని నివారించేందుకు ప్రభుత్వం ప్రతియేటా ఫిబ్రవరి, ఆగస్టు మాసాలలో రెండు పర్యాయాలు నులి పురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేయిస్తోందని తెలిపారు. ఈ మాత్ర వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని, ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. విద్యార్థులు పరిశుభ్రత పాటించాలని, ఆహార పదార్థాలు తినే ముందు చేతులను చక్కగా శుభ్రం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు అపరిశుభ్రంగా ఉండడం వల్ల అనారోగ్యాలు దరిచేరుతాయని, దీంతో చదువుపై ఆసక్తి ఉండదన్నారు.. విద్యార్థులు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండాలని, భోజనం చేసే ముందు కాళ్లు చేతులు శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. పండ్లు కూరగాయలు కోసేముందు నీటితో శుభ్రంగా కడగాలని విద్యార్థులు తల్లిదండ్రులకు ఈ విషయంపై అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ,వైద్య అధికారులు సిబ్బంది,పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు .

## యూరియా కోసం బారులు తీరిన రైతులు

మానకొండూర్, ప్రభాతవార్త:



మండల పరిధిలోని వెల్ది గ్రామంలో యూరియా కోసం రైతులు సోమవారం బారులు తీరారు. ఊటూర్ ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వెల్ది గ్రామంలో లక్ష్మీపూర్, రంగపేట, లింగాపూర్, వెల్ది గ్రామాల రైతులు ఎరువుల గోదాం ఎదుట ఉదయం 6 గంటల నుండి పట్టా పాస్ బుక్కు, ఆధార్ కార్డు పట్టుకొని రైతులు గంటల తరబడి క్యూలో నిలబడ్డారు. యూరియా కోసం వచ్చిన రైతులకు ఒక్కొక్కరికి రెండు బస్తాలు మాత్రమే ఇచ్చారు. గంటల తరబడి వరుసలో నిలబడిన రైతులకు కొందరికి యూరియా బస్తాలు లభించకపోవడంతో రైతులు ఆందోళన చేపట్టారు. దీంతో మరో రెండు రోజుల్లో యూరియా బస్తాలు రాగానే మొదట ప్రాధాన్యతగా ఇప్పుడు రాని వారికి ఇస్తామని సొసైటీ సిబ్బంది రైతుల పేర్లు నమోదు చేసుకోవడంతో గొడవ సద్దుమణిగింది. రైతులకు సరిపడే యూరియా బస్తాలను అందజేయాలని పలు గ్రామాల రైతులు అధికారులను ప్రజాప్రతినిధులను కోరుతున్నారు. మానకొండూరు మండలంలో యూరియా కొరత ఉన్నది వాస్తవమేనని, వారం రోజుల్లో ప్రతి గ్రామంలోని రైతులకు సరిపడా యూరియాను అందుబాటులో ఉండే విధంగా తగు చర్యలు చేపట్టామని మానకొండూరు మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

## అభివృద్ధి పనుల్లో ప్రజలు భాగస్వాములు కావాలి

మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

తిమ్మాపూర్, ప్రభాతవార్త:



అభివృద్ధి పనుల్లో ప్రజలు భాగస్వాములు కావాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం తిమ్మాపూర్ మండలం బాలయ్యపల్లిలో నూతనంగా నిర్మించతలపెట్టిన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి అనువైన స్థలాన్ని ఆయన పరిశీలించారు. అలాగే గ్రామంలోని పలు వార్డుల్లో పర్యటిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. చేపట్టిన పలుపనుల ప్రగతిని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో చేపట్టే అభివృద్ధి పనుల్లో ప్రజలు భాగస్వాములైనప్పుడే శీఘ్రగతిని ప్రగతి సాధించవచ్చున్నారు. పార్టీలకు అతీతంగా గ్రామాభివృద్ధికి పాటుపడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ సురేందర్ రెడ్డి, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్,మోరపల్లి రమణారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, చింతల లక్ష్మారెడ్డి, గొట్టిముక్కుల సంపత్ రెడ్డి, పోలు రాము, రమేష్, గోదారి చిట్టిబాబు, పెంట వినోద్ కుమార్, కాసర్ల సంపత్, రొడ్డ సాగర్ తోపాటు పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రుతుక్రమ పరిశుభ్రతపై అవగాహన అవసరం

డాక్టర్ రజనీ ప్రియదర్శిని

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:




కరీంనగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల హెల్త్ క్లబ్, మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో సోమవారం కళాశాల ఆడిటోరియంలో పీసీఓడీ, రుతు క్రమ పరిశుభ్రతపై అవగాహన చర్చా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రాజిరెడ్డి, మహిళా సాధికారత సెల్ కోఆర్డినేటర్,అదనపు కంట్రోలర్ డాక్టర్ రజనీ దేవి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా కరీంనగర్ రజనీ ఫెర్టిలిటీ సెంటర్ వ్యవస్థాపకురాలు డాక్టర్ రజనీ ప్రియదర్శిని పాల్గొని మాట్లాడారు.పాలిసిస్టిక్ ఓవేరియన్ డిసీజ్ (పీసీఓడీ)కారణాలు,లక్షణాలు, నివారణ చర్యలపై విద్యార్థులకు వివరించారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో సమతుల్య ఆహారం,శారీరక శ్రమ,ఒత్తిడి నిర్వహణ పాత్రను తెలియజేశారు.ఋతు చక్రంలో వ్యక్తిగత పరిశుభ్రత ముఖ్యమన్నారు.శానిటరీ ఉత్పత్తులను సకాలంలో మార్చడం, పరిశుభ్రతను కాపాడుకోవడం, శ్వాసక్రియకు అనుకూలమైన బట్టలు ధరించడం,సింథటిక్ పదార్థాలను అధికంగా వాడకుండా ఉండటం వంటి ఆచరణాత్మక ముఖ్యమైన పరిశుభ్రత పద్ధతులను వివరించారు.అధిక జంక్ ఫుడ్, చక్కెర పదార్థాలు, ప్రాసెస్ చేసిన ఉత్పత్తులను వాడకూడదన్నారు.

# యూరియా కోసం రోడెక్కిన రైతన్నలు.. ధర్నాలు, రాస్తారోకోలు..

## పోలీసులతో వాగ్వాదం.. గంటల తరబడి క్యూలైన్‌లో రైతుల పడిగాపులు..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ ఖరీఫ్ సీజన్‌లో కొన్ని చోట్ల అతివృష్టి, మరికొన్ని చోట్ల అనావృష్టితో అంతంత మాత్రంగా కురిసిన వర్షాలతో రైతులు పత్తి, మక్క, వరి పంటలు వేసినప్పటికి రైతాంగానికి సరిపడ డిఎపి, యూరియాను అందించడంలో అటు ప్రభుత్వం, ఇటు అధికార యంత్రాంగం విఫల మయ్యారని రైతులు బాహటంగా విమర్శిస్తున్నారు. గత నాలుగు రోజులుగా హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని సైదాపూర్‌లో వరలక్ష్మీవ్రతం, రాఖీ పౌర్ణమి పండుగ రోజు అని కాకుండా రైతులు సైదాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహాకార సంఘం వద్ద లైన్‌లో బారులు తీరి గగ్గొలు పెట్టిన సంఘటన మరువక ముందే. సోమవారం వీణవంక మండల కేంద్రానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న నర్సింగాపూర్ గ్రామ సహాకార సంఘం స్టాక్ పాయింట్ గోదాం వద్ద వందలాది మంది రైతులు యూరియా బస్తాల కోసం పడిగాపులు కాయలేక వారి ఓపిక నశించిపోవడంతో జమ్మికుంట-కరీంనగర్ ఫోర్ లైన్ రహదారిపై రెండు గంటల పాటు రైతులు ధర్నా, రాస్తారోకో చేయడంతో ఇరువైపుల పోయే వాహనాలు ఎక్కడిక్కడ నిలిచిపోయాయి. పోలీసులు రంగ ప్రవేశం చేయడంతో రైతులకు, పోలీసులకు మధ్య కొద్దిసేపు వాగ్వాదం జరిగింది. వీణవంక మండలంలో రైతాంగం ఈ ఖరీఫ్ సీజన్‌లో పెద్ద మొత్తంలో పత్తి, మక్కజొన్న, వరి పంటలు సాగుచేసారు. ఆలస్యంగా నాట్లు వేసినప్పటికి వరి పొలాలకు యూరియా వేయడానికి అటు ప్రాథమిక సహాకార సంఘాలలో కానీ, ఇటు ప్రైవేట్‌లో కానీ యూరియా దొరకకపోవడంతో రైతులు యూరియా కోసం నిత్యం వ్యవసాయ శాఖ అధికారుల కార్యాలయం చుట్టూ, సింగిల్ విండో కార్యాలయాల చుట్టూ తిరుగు తున్నారు. ప్రభుత్వం నుండి రెండు, మూడు రోజులకు ఒకసారి అంతంత మాత్రంగా యూరియా లోడ్ రావడం రైతులు ఆ యూరియా కోసం క్యూలైన్‌లో బారులు తీరడంతో ఒక్కొక్క రైతుకు వారికి ఉన్న విస్తీర్ణాన్ని బట్టి 10 బస్తాలు అవసరమున్న చోట 1-2 బస్తాలు ఇస్తుండడంతో ఎటు సరిపడడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేసారు. వీణవంక మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహాకార సంఘం కార్యాలయం ఉండగా, దీనికి సంబంధించిన గోదాం



నర్సింగాపూర్ గ్రామంలో ఉండిపోయింది. అధికారులు, రైతులకు చిట్టీలు రాయడం వల్ల అటు ఇటు తిరగలేక అనేక మంది రైతులు అధికారుల తీరుపై ప్రాథమిక సహాకారం సంఘంపై నినాదాలు చేస్తూ, నిప్పులు చెరిగారు. రైతులకు సరిపడ యూరియా బస్తాలు సహకార సంఘాల ద్వారా ప్రభుత్వం సరఫరా చేస్తే.. ఎలాంటి ఇబ్బందులు ఉండవని, ముందస్తుగా వ్యవసాయ శాఖ అధికార యంత్రాంగానికి, సహాకర సంఘాల పాలకవర్గానికి అవగాహన లేక, సరిపడ యూరియా నిల్వలు అటు సైదాపూర్‌లో, ఇటు వీణవంక మండలాలలో ఉంచకపోవడంతో రైతాంగం యూరియా బస్తాల కోసం వారం రోజులుగా అష్టకష్టాలు పడు తున్నారని రైతులు ప్రభాతవార్తతో మొం పెట్టుకున్నారు. ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం యూరియా సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి, సరిపడ యూరియా రైతులకు అందించాలని పలు గ్రామాల రైతులు డిమాండ్ చేసారు. అధికారులకు తొత్తులుగా ఉన్న మొతుబారి పెద్ద రైతులకు వక్రమార్గంలో ఇచ్చిన వారికే, పెద్ద మొత్తంలో పలుమార్లు యూరియా ఇచ్చారని, బక్క పేద రైతులకు యూరియా అందించడంలో అధికారులు చిన్నచూపు చూస్తున్నారని రైతులు ఆరోపించారు. తమ ఓపిక నశించిపోయిందని, టోకెన్ల పేరిట అధికారులు గత 15రోజులుగా ఆఫీసుల చుట్టూ తిప్పించుకుంటున్నారని రైతులు వాపోయారు. మరోపక్క హుజురాబాద్‌లో ఎడిఎ కార్యలయం వద్ద సొసైటి అధికారుల ఎదురుచూపులు మండలంలో ఏ ఫర్టిలైజర్ షాపులో కానీ, అగ్రోస్ షాపులో గానీ యూరియా లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైన ప్రభుత్వ ప్రజాప్రతినిధులు, జిల్లా అధికార యంత్రాంగం రైతులకు ఏర్పడ్డ యూరియా కొరతపై తక్షణమే స్పందించి, రైతులకు సరిపడ యూరియా సరఫరా చేయాలని వీణవంక, సైదాపూర్ మండలాల రైతులు





డిమాండ్ చేస్తున్నారు. రైతులను, అధికారులు ఒకసారి అధార్‌కార్డు తెమ్మంటున్నారు. మరోసారి పాస్‌బుక్ తెమ్మంటు కొరివిలు పెడుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేసారు. సైదాపూర్‌లో యూరియా కోసం రైతులు సహాకార సంఘాల వద్ద చెప్పులు వరుసలో ఉంచగా, మరో చోట రైతులు క్యూలైన్‌లు కట్టారు. వీణవంకలో రైతులు కడుపుమండి రోడ్లపైకి వచ్చి ఆందోళనకు దిగడం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని రోజులు గుర్తుకు వస్తున్నాయని రైతులు గుర్తు చేసుకున్నారు. యూరియా కొరత తీర్చకపోతే రేపు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రైతులు ప్రతాపం చూపెడుతామని పలువురు రైతులు హెచ్చరిస్తున్నారు. పోలీసులు రోడ్డుపై బైఠాయించిన రైతులను ఆందోళన విరమింపజేసి విషయంలో తీవ్రస్థాయిలో వాగ్వాదం జరిగింది. రెండు గంటల పాటు జరిగిన ఈ ఆందోళనలో చివరకు ఒకలోడ్ యూరియా 470 బస్తాలు రాగా, 600మంది రైతులు గోదాం వద్దకు చేరుకున్నారు. ఒకరికి ఒక బస్తా ఇద్దామన్న అక్కడ పరిస్థితులు చేయిదాటేపోయేవిధంగా దాపరించాయి. చివరకు పోలీసుల జోక్యంతో ఒక్కొక్క బస్తా పంపిణీ చేసి, సహాకార సంఘం అధికారులు గండం గట్టెక్కించుకున్నారు.

# హుజురాబాద్ టౌన్ ప్లానింగ్ అధికారిపై.. ప్రజావాణిలో ఫిర్యాదు

## పుట్టగొడుగుల్లా అనుమతులులేని అక్రమ నిర్మాణాలు..

**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో అధికారులపై గత రెండు, మూడు నెలలుగా అనేక ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సోమవారం హుజురాబాద్ పట్టణ ప్లానింగ్ అధికారిపై అనేక అక్రమాలకు పాల్పడుతున్నారని, అధికారిపై చర్యలు తీసుకోవాలని సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాకాడేకు హుజురాబాద్‌కు చెందిన ఆల్ ఇండియా స్టూడెంట్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కొల్గూరి సూర్యకిరణ్ ప్రజావాణిలో ఫిర్యాదు చేసారు. హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో రహదారులకు సెట్ బ్యాక్ కాకుండా ఎలాంటి అనుమతులు తీసుకోకుండా వందలాది ఇండ్ల నిర్మాణాలు, షాపింగ్‌ల నిర్మాణాలు జరుగుతుండడంతో ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతున్నదని, మున్సిపల్ అధికారులు టౌన్ ప్లానింగ్ అధికారి పట్టిపట్టనట్లు, చూసి చూడనట్లు చోద్యం చేస్తున్నారని సూర్య కిరణ్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా హుజురాబాద్‌లో విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా పలువురు ఇష్టానుసారంగా అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టారని అధికారులు ఇంటియజమానులతో కుమ్మకైయ్యారని సూర్య కిరణ్ ఆరోపించారు. మరికొన్ని చోట్ల నిర్మాణాలు పురపాలక సంఘం నుండి అనుమతులు పొందిన నిర్ణిత స్థలంలో కాకుండా మరోచోట ఎక్కువ వైశాల్యం ఉన్న చోట ఇష్టానుసారంగా నిర్మాణాలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. గడిచిన సంవత్సర కాలంగా పట్టణంలోని 30వార్డులలో యాదేచ్చగా పుట్టగొడుగులు అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్న సంబంధింత మున్సిపల్ అధికారులు కానీ, టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోకపోవడంపై పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని సూర్య కిరణ్ అన్నారు. ఈ సంఘటనలపై మున్సిపల్ హుజురాబాద్ కమీషనర్‌కు ఫిర్యాదు చేసినప్పటికి ఎలాంటి చర్యలు లేవని పలుమార్లు ఫిర్యాదులు తీసుకోలేదని సూర్యకిరణ్ ఆగ్రహం వ్యక్తం చేసారు. హుజురాబాద్ మున్సిపల్ అధికారుల చూస్తుంటే అనేక అనుమానాలకు తావు ఇస్తుందని, అన్ని ఆధారాలతో ప్రజావాణిలో జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసానని, విచారణ జరిపి చర్యలు తీసుకుంటారని తనకు హామీ ఇచ్చారని సూర్యకిరణ్ తెలిపారు. సంబంధిత ఫిర్యాదు కాపీని జిల్లా మంత్రికి పంపించడం జరిగిందన్నారు.






# హుజురాబాద్‌లో దంచికొట్టిన వాన..

## రోడ్లు జలమయం.. పత్తి రైతుల హర్షం..

**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రాంతాలలో భారీ వర్షాలు కురుస్తున్నప్పటికి హుజురాబాద్ డివిజన్ పరిధిలో ఈ సంవత్సరం వర్షాలు అంతంత మాత్రంగానే కురిసాయి. సోమవారం సాయంత్రం ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై, కారుమబ్బులు కమ్ముకువచ్చి, ఊహించని విధంగా 45నిమిషాల పాటు హుజురా బాద్ మండల కేంద్రంతో పాటు మండలంలోని అనేక గ్రామాలలో భారీ వాన దంచికొట్టడంతో హుజురాబాద్ పట్టణంలోని వరంగల్-కరీంనగర్ రహదారి జలమయమైపోయింది. పట్టణ పురవీదులలోని కాలువలు పొంగిపోర్లాయి. అనేక గ్రామాలలో వర్షాల కోసం ఎదరుచూస్తున్న పత్తి పంటలు, మొక్కజొన్న, వరి పంటలకు ఈ భారీ వర్షం ఎంతగానో దోహదం చేసింది. గత మూడు రోజులుగా కురిసిన అడప, దడప వర్షాలకు మండలంలోని జూపాక, చెల్పూర్ పెద్ద చెరువు దాని సమీప కుంటలు నిండి పెద్ద చెరువు నుండి చెల్పూర్ చిన్న చెరువులోకి కట్టుకాల్వసాగడంతో ఆ పరిసర గ్రామాల ప్రజల్లో హర్షం వ్యక్తం అవుతుంది. ఒక్కసారిగా ఎడతెరపిలేకుండా భారీ వర్షానికి పట్టణంలోని రహదారులు వాగులను తలపించాయి.

# కమలాపూర్ లో నులి పురుగుల నివారణ కార్యక్రమం

**కమలాపూర్, ప్రభాత వార్త:**




కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నులిపురుగుల నివారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు అందించారు. ఈ మాత్రలు పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి, నులిపురుగుల సంక్రమణను నివారించడానికి ఉద్దేశించబడ్డాయి. ఈ కార్యక్రమంలో 9294 మంది పిల్లలకు గాను 8848 మంది పిల్లలకు (95) మాత్రలు మింగించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ నాగరాజు, ఎంపిడివో బాబు, ఎంఈఓ శ్రీధర్‌లు సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పల్లె దవఖాన డాక్టర్లు, హెచ్ఐవో రవీందర్, పిహెచ్ఎన్ లీల, హెల్త్ సూపర్‌వైజర్ వెంకట రమణ, అమృత, టిబి నోడల్ పర్సన్ ప్రభాకర్, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపులందరూ ఐక్యమత్యంతో ఉండాలి

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:** మున్నూరు కాపు సోదరులందరూ ఏకతాటి పైకి వచ్చి ఐకమత్యంగా ఉంటేనే తమ హక్కులను సాధించుకోవచ్చునని మున్నూరు కాపు సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు ఏబూసి శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆ సంఘ నాయకులు ఏబూసి శ్రీనివాస్ ను శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపు కులస్తులను సంఘటితపరిచి, వారి ఐక్యత కొరకు పాటుపడతానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొనగంటి కుమార్, సల్ల రవి, ఏబూసి అజయ్ కుమార్, సల్ల శ్రీనివాస్, ఏబూసి మహేందర్, ఏబూసి అన్వేష్, సల్ల మహేష్, ఏబూసి అభిలాష్, సల్ల శ్రావణ్ కుమార్, ఏబూసి వినయ్ కుమార్, ఏబూసి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి సహకార బ్యాంకులు ఉపయోగపడాలి

♦ రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి డి.శ్రీధర్ బాబు

♦ కమాన్‌పూర్ మండలంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనం, సహకార బ్యాంకు బ్రాంచ్‌ను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు





పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

రైతుల సంక్షేమానికి సహకారబ్యాంకులు ఉపయోగపడాలని రాష్ట్ర ఐటి,పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు. సోమవారం కమాన్‌పూర్ మండలంలో రూ.65 లక్షలతో నిర్మించిన నూతన పిఏసిఎస్ (ప్రాథమిక వ్యవసాయసహకార సంఘం) భవనాన్ని,రూ.79 లక్షలతో నిర్మించిన జిల్లా సహకార కేంద్రబ్యాంక్ బ్రాంచ్ భవనాన్ని, కరీంనగర్ డిసిసిబి చైర్మన్ రవీందర్ రావు, జిల్లా కలెక్టర్ శ్రీహర్షలతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ,కమాన్‌పూర్ మండలంలో సహకార బ్యాంకు బ్రాంచ్ ప్రారంభించిన సందర్భంగా రైతులకు సహకారసంఘ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం లో గత సంవత్సర కాలంలో రైతు సంక్షేమం దిశగా రాజీ లేకుండా చర్యలు చేపట్టామని అన్నారు.జిల్లా సహకార కేంద్రం బ్యాంక్ బ్రాంచ్ నందు డిపాజిటర్లకు, కస్టమర్లకు అన్ని రకాల సౌకర్యాలు ఉండే విధంగా నిర్మించడం జరిగిందని అన్నారు. పేద ప్రజలకు ప్రభుత్వం అందించే సంక్షేమ కార్యక్రమాలను వారికి చేర్చేందుకు బ్యాంకులు ఉపయోగపడతాయని అన్నారు. రైతుల సంక్షేమం దృష్ట్యా సహకార బ్యాంకులోదోహదపడతాయని అన్నారు. రైతులకు అందుబాటులో ఉండే విధంగా కమాన్‌పూర్ మండల కేంద్రంలో సహకార బ్యాంక్ బ్రాంచ్ ఏర్పాటు చేశామని అన్నారు. కరీంనగర్ డిసిసిబి చైర్మన్ రవీందర్ రావు మాట్లాడుతూ, కమాన్‌పూర్ మండలంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనాన్ని,సహకారం బ్యాంక్ బ్రాంచ్ భవనాన్ని మంత్రి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందని అన్నారు.కేంద్ర సహకార బ్యాంకులో 72 శాఖలు ఉంటే 32 భవనాలు నిర్మించుకోవడం జరిగిందని, సహకార సొసైటీ ద్వారా కూడా భవనాలు బ్యాంకుకు అద్దె ఇవ్వడం జరుగుతుందని అన్నారు.గతంలో 70 కోట్లనష్టం 400 కోట్ల వ్యాపారంతో ఉన్న సహకార బ్యాంకును నేడు 7200కోట్ల వ్యాపారం, 120 కోట్ల లాభాలతో నడిచేలా అభివృద్ధి చేశామని,ప్రతిసంవత్సరం కస్టమర్లకు వాటాదారులకు బోనస్ కూడా అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయగౌడ్,ఆర్‌డిఓ సురేష్,తహసిల్దార్,ఎంపిడిఓ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త



## సత్వరమే అర్జీల పరిష్కారం పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



సత్వరమే అర్జీల పరిష్కారం చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండిరగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 25, 26 తేదీల్లో సిఐటియు జిల్లా 4వ మహాసభలు

సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



అక్టోబర్ 25, 26 తేదీల్లో సిఐటియు జిల్లా 4వ మహాసభలు జరుగతాయని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ తెలిపారు. పెద్దపెల్లి నందన గార్డెన్‌లో సిఐటియు జిల్లా 4 వ మహాసభల ఆహ్వాన సంఘం ఏర్పాటు సమావేశం జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమార స్వామి అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా మహాసభలకు ఆహ్వాన సంఘం ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గతంలో పాలించిన ప్రభుత్వానికి, ఇప్పుడు పాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంకు మధ్య ఏం తేడా లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలం అయ్యిందని అన్నారు. జిల్లా 4వ మహాసభలలో గత 3 ఏండ్లలో జరిగిన ఉద్యమాన్ని సమీక్షించుకుని భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ మహాసభలకు జిల్లాలోని కార్మికులు, మేధావులు, వివిధ తరగతుల వారు వివిధ రూపాల్లో సహాయ సహకారాలు అందించాలని కోరారు. మహాసభల ఆహ్వాన సంఘంకు గౌరవాధ్యక్షులుగా టి.రాజా రెడ్డి, అధ్యక్షులుగా ఎ.ముత్యం రావు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వేల్పుల కుమారస్వామి, ప్రధాన కార్యదర్శిగా ఎస్.రవీందర్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం.రామాచారి, ఎన్.బిక్షపతి, డి.కొమురయ్య, సహాయ కార్యదర్శులు జి.జ్యోతి, అరవింద్, జిల్లా కమిటీ సభ్యులు లక్ష్మారెడ్డి, బూడిద గణేష్, ఖాజా, వెంకటస్వామి, నాయకులు నర్సింగరావు, గౌసోద్దీన్, సాగర్, శ్రీనివాస్ తదితరులున్నారు.

## నట్టల నివారణ మందుల పంపిణీ

కాల్వ శ్రీరాంపూర్, ప్రభాతవార్త:

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో వైద్య సిబ్బంది పాఠశాలల్లోని విద్యార్థులకు సోమవారం ఉన్నట్టల నివారణ మందులు వేశారు. మధ్యాహ్న భోజనం అనంతరం మండల కేంద్రంలోని ఆయా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలతో పాటు అంగన్వాడి సెంటర్లు, కస్తూరిబా బాలికల పాఠశాల, మోడల్ స్కూల్లో ఒకటవ సంవత్సరము నుంచి 19 సంవత్సరాల లోపు బాల బాలికలకు నట్టల నివారణ మందులు వేసినట్లు డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు నీరజ, సరోజన ఏఎన్ఎంలు సరోజన, సునీత పద్మ, సరిత, సుధారాణి, శైలజ, విజయ, కవిత, శోభ తో పాటు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఓదెల రైతులకు అందుబాటు లో యూరియా : ఏవో

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండల వ్యవసాయ అధికారి బి భాస్కర్ సోమవారం మండలం లో నీ పాక్స్ పోత్కపల్లి ఎరువుల కేంద్రాన్ని తనిఖీ చేశారు సోమవారం పాక్స్ పోత్కపల్లి లో 1000 బస్తాల యూరియా నిల్వలు రైతులకు అందచేస్తున్నట్లు తెలిపారు. మండలానికి ప్రతి రోజు ఫాక్స్ అలాగే దీదిలీళీ, ఆగ్రోస్ కేంద్రాలకు అట్లానే ప్రైవేట్ ఎరువుల దుకాణాలకు యూరియా స్టాక్ వస్తున్నాయి అని తెలిపారు. సోమవారం సాయంత్రం వరకు కొలనూరు గ్రామంలోని రామాంజనేయ ఫెర్టిలైజర్ కు 336 బస్తాలు గోపరపల్లి లో సాయి గణేష్ ఫెర్టిలైజర్ కు 225 బస్తాలు ఓదెల మండల కేంద్రంలోని డిసిఎంఎస్ చెరుకట్ట దగ్గర 330 యూరియా బస్తాలు వచ్చాయని ఇంకా రావాల్సిన యూరియా బస్తాలు రేపటి వరకు పోత్కపల్లి లోని ఫాక్స్ కు 444 యూరియా బస్తాలు, శ్రీనివాస ట్రేడింగ్ కు 110 యూరియా బస్తాలు వస్తాయని ఏవో భాస్కర్ తెలిపారు అదేవిధంగా మండలానికి యూరియా ప్రతి రోజు మన అవసరానికి తగినట్లు యూరియా స్టాక్ వస్తుందని తెలిపారు. రైతులు ఎవరు కూడా అధైర్య పడొద్దని తెలిపారు రైతు అవసర నిమిత్తం యూరియా డోసు ల వారిగా తీసుకెళ్ళాలని, కొంతమంది రైతులు మొదటి రెండవ దశ యూరియా డోసు వేస్తున్నారని అవసర నిమిత్తం మాత్రమే యూరియా బస్తాలు తీసుకువెళ్లాలని తెలిపారు. ఈ వానకాలం సీజన్ కి సరిపడ యూరియా కొరకు ఉన్నత అధికారులకు నివేదిక ఇచ్చామని, నివేదిక అనుగుణంగా మనకు ప్రభుత్వ అలాగే ప్రైవేట్ ఎరువుల దుకాణాల కి యూరియా వస్తుంది అని తెలిపారు. మండలం లోని గ్రామాల్లోనీ ఎరువుల దుకాణాల్లో కూడా యూరియా లభ్యం అవుతుంది అని తెలిపారు ఎరువుల డీలర్స్ యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తే లైసెన్స్ రద్దు తో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని ఏవో భాస్కర్ తెలిపారు ఏవో వెంట సింగిల్విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి ఉన్నారు.

## ఎస్సారెస్పీ నీటి ద్వారా పెద్దాపూర్ చెరువును నింపాలి

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం పెద్దాపూర్ పెద్ద చెరువును నింపాలని ఆయకట్టు రైతులు,గ్రామస్తులు కోరుతున్నారు.ప్రస్తుతం చెరువు కింద ఉన్న ఆయకట్టు రైతులు వరి పంటలకు నారుమల్లు సిద్ధంగా ఉన్నందున దుక్కులు దున్నడం కోసం నీరు అవసరం ఉన్నందున త్వరగా చెరువును నింపి రైతులను ఆదుకోవాలని టిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సంకేండ్ల లక్ష్మీ నర్సయ్య, గ్రామస్తులు ఆయకట్టు రైతులు,స్థానిక ప్రభుత్వ నాయకులు,అధికారులు స్పందించి పెద్దాపూర్ చెరువును నింపాలని కోరుతున్నారు .

## నేడు కెఎల్ మహేంద్ర 18వ వర్ధంతి సభ

ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోశం

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణిలో పది శాతం లాభాల్లో వాటా హక్కు సాధించిన మహానేత, స్వాతంత్ర్య సమర యోధుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి మాజీ అధ్యక్షులు, ప్రపంచ కార్మిక సంఘాల మాజీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కెఎల్.మహేంద్ర 18వ వర్ధంతి సభ నేడు జరుగుతుందని ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోశం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్జీ 1 ఏరియాలోని గనులు, డిపార్ట్మెంట్‌లపై ఉదయం, గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో సాయంత్రం వర్ధంతి సభను ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్మికులు, సిపిఐ, ఎఐటియుసి ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## అవినీతికి తావు లేకుండా పకడ్బందీగా ఇందరమ్మ ఇండ్ల నిర్మాణాలు

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు అందరూ త్వరగా ఇంటి నిర్మాణాలు చేపట్టాలి

అధికారులందరూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



అవినీతికి తావు లేకుండా పకడ్బందీగా ఇందరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అన్నారు. ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని తన నివాసంలో పెద్దపల్లి నియోజకవర్గ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై హౌసింగ్ శాఖ అధికారులతో, ఎంపీడీవోలతో సమీక్ష సమావేశం నిర్వహించి, నియోజకవర్గంలో మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణాల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ లబ్ధిదారులకు అందుబాటులో ఉంటూ ఇంటి నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో హౌసింగ్ శాఖ పిడి రాజేశ్వర్,డిఈ,ఎఈలు,పలువురు ఎంపిడిఓలు దివ్య దర్శన్, శ్రీనివాస్, పద్మజ, పూర్ణ చందర్ తిరుపతి, భాస్కర్ రావు తదితరులు ఉన్నారు.

# సోలార్ ప్లాంట్ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న 1 మెగా వాట్ సామర్థ్యం గల సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం భూమిపూజ చేశారు. పిఎం కుసుమ్ పథకంలో భాగంగా మంజూరు చేస్తున్న సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణాలకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం అన్నిరకాలుగా సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. చొప్పదండి సహకార సంఘం అభివృద్ధిలో దేశంలోనే అత్యున్నత స్థాయికి చేరుకుందని, సోలార్ పవర్ ప్లాంట్లతో సహకార సంఘాలు ఆర్థికంగా పటిష్టం కావడంతో పాటు రానున్న రోజుల్లో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ కు తగ్గట్లు సరఫరా చేయడానికి అవకాశం ఉందన్నారు. ఈకార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్ వెల్మ మల్లారెడ్డి, వైస్ ఛైర్మన్ ముద్దం మల్లేశం, ప్యాక్స్ డైరెక్టర్లు, మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్, వైస్ ఛైర్మన్ మునిగాల రాజేందర్, మార్కెట్ డైరెక్టర్లు, తహసిల్దార్ నవీన్ కుమార్,మున్సిపల్ కమిషనర్ నాగరాజు సింగిల్ విండో ముఖ్య కార్యనిర్వాహణాధికారి కళ్లెం



తిరుపతిరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానాపురం చందు జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గంగయ్య గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి కొట్టే అశోక్ మాజీ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్ అల్లూరు కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు..

# మధురనగర్ లో విస్తృతంగా కార్డన్, సెర్చ్ ఆపరేషన్



గంగాధర,ప్రభాత వార్త:

గంగాధర మండలం మధురనగర్ లో సోమవారం పోలీసులు విస్తృతగ కార్డన్ !!సెర్చ్ నిర్వహించరు.ఈ ఆపరేషన్ లో పాత నేరస్తులు అద్దె ఇళ్లలో నివసిస్తున్నారా అనే అంశంపై ప్రత్యేక దృష్టి సరించి తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో సరియైన ధృవపత్రాలు లేని 94 వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. వీటిలో 91 మోటార్ సైకిల్,1ఆటో రిక్షా,1కారు,1 ట్రాక్టర్,స్థానిక ప్రజలకు సైబర్ నేరాలు మరియు వాటి నివారణ మార్గాలపై పోలీసు అధికారులు అవగాహన కల్పించారు.సైబర్ మోసానికి గురైన వెంటనే నేరం జరిగిన గంటలోపే 19 30 నెంబర్ కు ఫోన్ చేసి దొంగలించబడిన సొమ్మును ఫ్రీజు చేసుకోవచ్చని తెలియజేశారు. మాదకద్రవ్యాలు అక్రమ రవాణా అమ్మకం వినియోగం చట్టపరంగా నేరమని స్పష్టం చేసి వాటి వల్ల కలిగే దుష్పరిమానాలు వివరించారు. షీ టీం సీఐ శ్రీలత సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న మోసాలపై విద్యార్థులకు చైతన్యం కల్పించారు. అసాంఘిక కార్యక్రమాలపై తరిక చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు కరీంనగర్ రూలర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎన్ వెంకట్ స్వామి చట్ట వ్యతిరేక మరియు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇలాంటి కార్యక్రమాలపై సమాచారం ఉంటే 100 కు లేదా స్థానిక పోలీసులకు తెలియజేయాలి సూచించారు.ఈ సందర్భంగా డ్రగ్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతిజ్ఞ చేయడం జరిగింది "[illegible]" పోస్టర్ను ఎసిపి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ రూరర్ ఇన్చార్జ్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎన్ వెంకటస్వామి,సిఐ ప్రదీప్ కుమార్ చొప్పదండి, సిఐ శ్రీలత,సిఐ బి కోటేశ్వరరావు,సిఐబి సదర్ కుమార్,సి ఐ కే సంజీవ్, గంగాధర ఎస్సై బి వంశీకృష్ణ,ఎస్సై జి నరేంద్ర రెడ్డి,ఎస్సై ఆంటీ నార్కోటిక్ బ్యూరో పుల్లయ్య,ఎస్సై కే రాజు, ఎస్సై సాయి కృష్ణ,ఎస్సై అన్వర్, ఎస్ఐ పి లక్ష్మారెడ్డి,ఎస్సై టి నరేష్, తోపాటు ఇతర పోలీస్ సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు

# పంట నష్ట పరిహారం చెల్లించాలంటూ రైతుల వినతి

కట్టంగూర్, ఆగస్టు 11, ప్రభాతవార్త,

నిర్దిష్ట హెచ్చరిక లేకుండా నీటిని వదలడం వలన తమ పంట పొలాలు పూర్తిగా నీటి మునిగి పోయాయని, పంటభూములు ముంపునకు గురై పంట నష్టం జరిగినందున వీటిపారుదల శాఖ ద్వార సర్వే నిర్వహించి పంట నష్టపరిహారం మంజూరు చేయాలను కోరుతూ సోమవారం మండలంలోని ఈదులూరు గ్రామానికి చెందిన పలువురు రైతులు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు పెంటమల్ల అంజయ్య, సల్వాది పాపయ్య, పెంటమల్ల లక్ష్మయ్య, గంట నర్సయ్య, గంట మల్లయ్యలు మాట్లాడుతూ తాము ఈదులూరు గ్రామానికి చెందిన రైతులమని, తమ భూమి సర్వే నెంబర్ 423, 424, నందు కలిగిన మాకు నాలుగు ఎకరాల పంట పొలాలు ఎర్రకుంట నుండి రావికుంటకు వెళ్ళే కాలువలో నిర్దిష్ట ముందస్తు హెచ్చరిక లేకుండా నీటిని వదలడం మూలంగా మా భూములు పూర్తిగా మునిగి పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముందస్తుగా ఎలాంటి సమాచారం స్థానిక రైతులకు తెలియపర్చకుండానే, స్థానికంగా ఉన్న వారు వెళ్ళి గ్రామ పెద్ద చెరువు తూము తలుపులు తెరిసిన మూలంగా ఎర్రకుంట పూర్తిగా నిండిపోయినదని, అక్రమంగా రాత్రి సమయంలో నీళ్ళు వదలడంతో ఎర్రకుంట నుండి రావికుంట వరకు తీసిన కాలువ అసంపూర్తిగా తీయడము వలన తమ పంట పోలాలన్ని రాత్రికి రాత్రే మునిగిపోయాయని వెల్లడించారు.దీనిపై స్థానిక నీటిపారుదల శాఖ వారిని అడుగగా, పెద్ద చెరువు తూము తలుపులు తెరిచిన విషయం తమకు తెలియదని వారు చెబుతున్నారన్నారు. దీనివలన సుమారు పదహారు ఎకరాల పంట పొలాలు ఇక్కడ మునిగిపోయా యని ఆందోళన వ్యక్తం చేశారు. తమ పంట పొలాలు పూర్తిగా నీటిలో మునిగిపోవడంతో పాటు తీవ్రంగా నష్టపోయామని, దయతో దీనిపై తగు విచారణ జరిపి, తమకు న్యాయం చేయాలని కలెక్టర్ కు అందజేసిన వినపత్రంలో కోరారు. అదేవిధంగా అసంపూర్తిగా ఉన్న కాలువను సుమారు 200 మీ దూరము 2 పీట్ల లోతుతో తవ్వించిన యెడల ఎవరికి కూడ నష్టము వాటిల్లదని,ఆ కాలువను పూర్తి చేయించి తమను ఆదుకోవాలని అ వినతి పత్రంలో కోరారు. కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన వారిలో పెంటమల్ల అంజ య్య, గంట నరసయ్య, గంట మల్లయ్య, సల్వాది పాపయ్య, పెంటమల్ల లక్ష్మయ్య, ఎరగబోయిన సత్యనారాయణ, ఎరగబోయిన అంజయ్య, అంజయ్య, బండ మల్లరెడ్డి తదితర రైతులు ఉన్నారు.

# ఎస్టి కాలనీకి సిసి రోడ్లు వేయండి సార్లు మీకు వందనాలు

### కేతేపల్లి అన్ని వార్డులో సీసీ రోడ్లు వేశారు మా వార్డు లో సీసీ రోడ్డు వేయటం మరిచారు..!!

### ఎరుకల కాలనీ వాసుల ఆవేదన....!!

**ప్రభాతవార్త కేతేపల్లి ఆగస్టు॥** నల్గొండ జిల్లా కేతేపల్లి మండలం 12వ వార్డు ఎస్టీ కాలనీ 2018 సంవత్సరంలో సిసి రోడ్డు సాంక్షన్ అయ్యింది, సగం రోడ్డు వేసి సగం సీసీ రోడ్డు ఆపివేసినారు, కాలనీకి చెందిన అలుగుబెల్లి వరమ్మ తమ సొంత ఖర్చులతో మురికి కాల్వకు సంబంధించి చెట్లు పెరగడంతో వాటిని తొలగించడానికి పదివేల రూపాయలు ఖర్చు పెట్టుకున్నారు, మురిక్కాలకు సంబంధించిన చెట్లను తొలగించుకోండి, మీరే మట్టి పోయించుకొని సాపు చేయించుకోండి అని అధికారులు చెప్పారు. అనంతరం మేము అధికారులకు నాయకులకు చెప్పిన కూడా పట్టించుకోవడం లేదు, మా కాలనీ వాళ్లు అందరం కలిసి మురికి కాలువను శుభ్రం చేసుకున్నాము, త్రాగునీటి సమస్య కూడా ఇబ్బందిగా ఉంది, మా కాలనీలో ఈగలు దోమలతో దుర్వాసన రావడంతో వ్యాపారస్తులు ఎవరు రావడం లేదు, ఈగలతో దోమలతో విష జ్వరాలు వస్తున్నాయి, గ్రామ పంచాయతీ సిబ్బంది శానిటేషన్ కూడా చేయడం లేదు, మా కాలనీకి వ్యాపారస్తులు రావాలంటే భయ పడు తున్నారు, మున్సిపాలిటీ సిబ్బంది, అధికారులు చూసీ చూడనట్టుగా వివరిస్తున్నారు, మాకాలనీ ఎరుకల కాలనీ అని పేరు ఉంది అందుకే చిన్న చూపుగా చూస్తున్నారు, ఇప్పటికైనా అధికారులు స్పందించి మా కాలనీకి సీసీ రోడ్లు, డ్రైనేజీ మురికి కాలువలు వేయాలని అధికారులందరికీ ఎరుకల కాలనీ తరఫున ధన్యవాదములు తెలియజేస్తున్నాము, కాలనీ వాళ్లు తమ గోడుని వార్తాపత్రిక ద్వారా తెలియజేస్తున్నాము. ఇప్పటికైనా అధికారులు, నాయకులు, స్పందించి మాకు న్యాయం చేయాలని కోరుచున్నాము.

# చొప్పదండి వార్త



# విద్యార్థులు ఆరోగ్య సంరక్షణ పై జాగ్రత్తలు పాటించాలి

### మండల వైద్యాధికారి డాక్టర్ కీర్తన



**చొప్పదండి ప్రభాతవార్త,** విద్యార్థులు ఆరోగ్య సంరక్షణ పై తప్పకుండా చర్యలు తీసుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ కీర్తన విద్యార్థులకు సూచించారు ఈ మేరకు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయసు గల వారికి మందులను పంపిణీ చేసి మాట్లాడారు విద్యార్థులు ఎదగాలంటే తప్పకుండా ఆరోగ్యంగా ఉండాలని పౌష్టికాహారం తీసుకోవాలని అన్నారు ఈ సందర్భంగా మండలం లోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు అంగన్వాడి కేంద్రాలలోని పిల్లలకు మందులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిహెచ్ఓ వెంకట స్వామి సూపర్వైజర్ జి శ్రీదేవి ఏఎన్ఎం నల్లల పుష్పలత ఆశ వర్కర్లు వనజ భాగ్య వసంత పద్మ సరూప పుష్పలత పలురు ఏఎన్ఎంలు పాల్గొన్నారు

# నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు వడ్లూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ పూర్తి చేయుటకు మిగిలి ఉన్న పనులకు నిధులు మంజూరి చేయాలని చొప్పదండి శాసన సభ్యులు .డా.మేడిపల్లి సత్యం కు వినతి పత్రం అందజేశారుఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు కడారి గంగరాజు , మండల ప్రధాన కార్యదర్శి కళ్ళేపల్లి అరవింద్ , మాజీ కౌన్సిలర్ కొత్తూరి మహేష్ పట్టణ కోశాధికారి కొత్తూరి దినేష్ తోడేటి రత్నం ,కళ్లేపెల్లి కనకయ్య కనకం శ్రీనివాస్ కొత్తూరి ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కొండన్నపల్లి ఆలయల్లో చోరి

గంగాధర,ప్రభాత వార్త :



గంగాధర మండల కేంద్రంలో ని నేలకొండన్న పల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం మరియు శివాలయంలో ఆదివారం రాత్రి గుర్తుతెలియని దొంగలు రెండు గుల్ల తాళాలు హు ండీలు పగలగొట్టి అందులోని సుమారు రూ.. 6000/ నగదును అపహరించారు. ఆలయ ఇంచార్జ్ మేడిచల్మల రాజు ా/.లచ్చయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గంగాధర ఎస్సై బి. వంశీకృష్ణ తెలిపారు

## యూరియా కోసం రైతుల తిప్పలు క్యూ లైన్ లో చెప్పులు పెట్టి నిరీక్షణ

*చందుర్తి ఆగస్టు 11: ప్రభాతవార్త*

యూరియా కోసం రైతులు క్యూలైన్ లో చెప్పులు పెట్టి నిరీక్షి ంచారు, అధికారులు యూరియా కొరత లేదని చెప్తున్నా యూరియా కోసం చందుర్తి మండల కేంద్రంతో పాటు సనుగుల గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఎదుట యూరియా కోసం రైతులు సోమవారం తెల్లవారుజామున నుండే బారులు తీరారు. ఉదయాన్నే క్యూలైన్ లో చెప్పులు పెట్టారు, యూరియా కోసం రైతులకు తిప్పలు తప్పడం లేదు. ఏటా విత్తనాలు, ఎరువులు, సమయానికి అందక పంట దిగుబ డులు రాక నష్టపోతూనే ఉన్నారు. ప్రభుత్వాలు మారినా రైతన్న గోస మాత్రం మారడం లేదు. రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలోని చందుర్తి, సనుగుల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో సోమవారం యూరియా పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా సిబ్బంది ఒక్కో రైతుకు ఒకటి, రెండు బస్తాల చొప్పున చందుర్తి, సనుగుల సొసైటీలో 888 బస్తాలను 306 మందికి రైతులకు అందించారు. తాము కోరినంత యూరియా అమ్మేలా ఏర్పాట్లు చేయాలని రైతులు కోరుతున్నారు. చందుర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కు సోమవారం సాయంత్రం 444 బస్తాల యూరియా వచ్చినట్లు సీఈవో శ్రీ వర్ధన్ తెలిపారు. చందుర్తి ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలో



పోలీసులు బందోబస్తు నిర్వహించారు. కాగా చందుర్తి మండల కేంద్రంతో పాటు మల్యాల, మర్రిగడ్డ, సనుగుల గ్రామంలోని ప్రవేట్ వ్యాపారులు యూరియాను రూపాయలు 500 నుండి 550 వరకు విక్రయించినట్లు రైతులు వాపోయారు. కొంతమంది బడా రైతులు ముందస్తుగానే 60 బస్తాల పైగా నిలువ చేసుకోవడం వల్లనే యూరియా కొరత ఏర్పడిందని ఆరోపిస్తున్నారు. ప్రైవేటు వ్యాపారులు అధిక ధరలకు విక్రయించకుండా , బ్లాక్ మార్కెట్ కు తరలించకుండా అధికారులు చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. రైతుల ఆందోళనకు మండల రైతు సంక్షేమ సంఘం అధ్యక్షులు చిలక పెంటయ్య సంఘీభావం ప్రకటించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎలాంటి యూరియా కొరత లేదని రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేస్తున్నామని జిల్లా వ్యవసాయ అధికారిని అబ్జాల బేగం తెలిపారు.

## విద్యార్థులకు నులి పురుగు నివారణ మాత్రల పంపిణీ

*చందుర్థి: ఆగస్టు 11 ప్రభాతవార్త*

చందుర్తి మండలం సనుగులలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సోమవారం నులి పురుగుల నివారణ మాత్రాలను పంపిణీ చేశారు సంవత్సరం పిల్లల నుండి19 సంవత్సరాల వయసున్న విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను వేశారు,ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కట్కూరి ముఖేష్ మాట్లాడుతూ పిల్లలలో పేగు పురుగుల నివారణ కోసం ఉద్దేశించబడిందనిజాతీయ నులిపురుగుల నివారణ యొక్క ముఖ్య లక్ష్యాలు 119 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలలో పేగు పురుగుల నివారణ కోసం మందులు పంపిణీ చేయడం నేషనల్ హెల్త్ మిషన్ ప్రకారం పిల్లల ఆరోగ్యం పోషకాహారంను మెరుగుపరచడంపాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో పెద్ద సంఖ్యలో పిల్లలకు గులికలు అందించి పేగు పురుగులను నివారించి పిల్లల ఆరోగ్యం, శారీరక అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం



చూపకుండా ఉంచడం జరుగుతుందన్నారు,పిల్లలు ఆరోగ్యంగా ఉంటే వారు మెరుగ్గా చదువుకుంటారు, వారి జీవన నాణ్యత మెరుగుపడుతుందని అన్నారుఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

*చందుర్తి ఆగస్టు 11 ప్రభాతవార్త*



పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నెహ్రూ యువ కేంద్ర ప్రతినిధి గంగిపల్లి స్వామి అన్నారు. చందుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెహ్రూ యువ కేంద్రం మైభారత్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ విషయంపై వ్యాసరచన, ఉపన్యాస పోటీ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పర్యావరణ పరిరక్షణకై పాటుపడాలని, సమాజంలో పర్యావరణ పరిరక్షణకై ప్రతి వ్యక్తికి అవగాహన కల్పించాల్సి న బాధ్యత విద్యార్థులదే అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు తల్లి పేరు మీద ఒక మొక్క అనే నినాదంతో ప్రతి వ్యక్తి ఒక మొక్కను నాటాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలన్నారు. దేశ అభివృద్ధిలో పర్యావరణ పాత్ర కూడా ముఖ్యమైనదన్నారు. వ్యాసరచన, ఉపన్యాస పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. అనంతరం కళాశాల ఆవరణలో విద్యార్థులతో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ విజయలక్ష్మి ్మ, అధ్యాపకులు కృష్ణకర్, పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు నందాడపు వెంకటేష్, పొంచెట్టి రాకేష్, గుగ్గిళ్ళ సాగర్, మేడిశెట్టి శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే మార్కెట్ కమిటీ ధ్యేయం.

*ప్రభాతవార్త కొనరావుపే*



రైతు సంక్షేమమే మార్కెట్ కమిటీ లక్ష ్యం అని మార్కెట్ చైర్మన్ క చ్చకాయల ఎల్లయ్య అన్నారు సోమవారం మండలంలోని నిజామాబాద్ మార్కెట్ కమిటీ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటను కొనుగోలు కేంద్రాల్లో పోయడానికి మౌలిక వసతుల కోసం గోడౌన్ల అభివృద్ధి కి ప్రత్యేక నిధులు ఇవ్వాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాసులు కోరగా ఆయన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిధులు ఇవ్వాలని కోరగా ఆయన వెంటనే స్పందించి త్వరలోనే మార్కెట్ గిడ్డంగులకు రైతులకు మౌలిక వసతులు కల్పించే నిధులు అందజేస్తామని అన్నారని తెలిపారు ఈ సమావేశంలో వైస్ చైర్మన్ తాళ్ల పెల్లి ప్రభాకర్ డైరెక్టర్లు మందాల లింబయ్య ప్రభాకర్ రెడ్డి భాశెట్టి నాగరాజు అజీమ్ పాషా నాయిని ప్రభాకర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి వెంగిలి వెంకన్న అప్పల భూషణం వాళ్య నాయక్ తదితరులు ఉన్నారు.

## సన్నం ధాన్యం బోనస్ అందించాలని కలెక్టర్ కు వినతి

*ప్రభాతవార్త కొనరావుపేట*

సన్నం ధాన్యానికి బోనస్ అందజేయాలని జిల్లా కలెక్టర్ ను కోరిన కోనరావుపేట గ్రామ రైతులు యాసంగిలో సన్నపు ధాన్యం ప్రభుత్వానికి అందజేశామని అప్పటినుండి ఇప్పటివరకు 500 బోనస్ ఇస్తామని ఇవ్వలేదని వెంటనే బోనస్ అందజేయాలని ఖరీఫ్ పంటకు పెట్టుబడులేక ఇబ్బందిఎదుర్కొంటున్నామ అందజేయాలని రైతులు కలెక్టర్ ను కోరారు కలెక్టర్ స్పందిస్తూ త్వరలోనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బోనస్ అందజేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో కొనరావుపేట గ్రామానికి చెందిన రైతులు పాల్గొన్నారు

# వేములవాడ వార్త

## బాధిత కుటుంబాలకు మనోహర్ రెడ్డి పరామర్శ



చందుర్తి ఆగస్టు 11 ప్రభాతవా చందుర్తి మండలం మూడపల్లి గ్రామానికి చెందిన కట్కూరి దేవయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా,చందుర్తి మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దీకొండ తిరుపతి రావు కుమారుడు దీకొండ రాజు (35) ప్రమాద వశాత్తూ క్వారీలో జరిగిన ప్రమాదంలో మరణించగా బాధిక కుటుంబాలను బీ ఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి సోమవారం పరామర్శించారు అ కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు, మనోహర్ రెడ్డి వెంట మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య,మాజీ సర్పంచ్ లు చిలుక అంజిబాబు ,సంటి బాబురావు , నాయకులు భైర గొని రమేష్ బోడిగే అనిల్ ,బద్దం బాపురెడ్డి ,వట్టిమల్ల లస్మయ్య, సిరిగిరి సుధాకర్, సిరికొండ మల్లయ్య, మెంగని రవి, బొడిగే అనిల్, చింతకుంట భూమయ్య, పరుశురాం ప్రవీణ్,ప్రశాంత్ తదితరులు ఉన్నారు. చీ

## యూరియా కోసం రైతుల పడి గాపులు.

*. ప్రభాతవార్త కొనరావుపేట*

యూరియా కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారు. అధికారులు మాత్రం యూరియా కొరతలేదని చెప్తున్నారు. అయినప్పటికీ యూరియా కోసం రైతులు బార్లు తీరుతున్నారు. కోనరావుపేట మండలంలోని కొలనూరు సింగిల్ విండో కార్యాలయానికి నిజామాబాద్ గ్రామానికి 250 బస్తాల చొప్పున యూరియా వచ్చింది. యూరియా వచ్చిందని తెలుసుకొని రైతులు బారులు తీరడంతో యూరియా సరిపోక రైతులు వెను తిరిగారు. వెంటనే ప్రభుత్వం రైతులకు సరిపడే యూరియా అందించాలని రైతులు కోరుతున్నారు

## జాతీయ భావాన్ని పెంపొందించాలి.

*ప్రభాతవార్త కొనరావు*

ప్రతి ఒక్కరిలో జాతీయ భావాన్ని పెంపొందించాలని కోనరావుపేట బిజెపి మండల అధ్యక్షుడు మిరియాలుకార్ బాలాజీ కోరారు. కోనరావుపేట మండల కేంద్రంలో హర్ ఘర్ తిరంగా యాత్ర రాష్ట్ర జిల్లా పార్టీ ఆదేశాలనుసారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కొనరావుపేట గ్రామం లో గాంధీ విగ్రహం వద్ద నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. భారతదేశంలో జాతీయ భవన పెంపొందించడానికి యువకులలో దేశ భక్తి నీ కలిగివుండాలి ప్రజల్లో చేతన్య భావం పెంపొందించడం కోసం హర్ ఘర్ తిరంగా ద్వారా ప్రజలలో జాతీయ భావం పెంపొందించాలానే ఉద్దేశంతో ప్రధాని నరేంద్ర మోడీ తీరంగా యాత్ర చేపట్టారని అన్నారు. స్వాతంత్రం కోసం మహనీయులు చేసిన పోరాటాలని స్మరించుకుంటూ ప్రతి ఒక్కరిలో దేశం పట్ల,జాతీయ జెండా పట్ల పౌరులలో జాతీయ భావం పెంపొందించాలని కోరారు ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య జిల్లా కౌన్సిల్ నెంబర్ గొట్టే రామచంద్రం హర్ ఘర్ తిరంగ్ ప్రోగ్రాం కన్వీనర్ పురుషోత్తం రావు మండల మహిళా అధ్యక్షురాలు తీగల జయశ్రీ , మాజీ జడ్పీటీసీ పల్లం అన్నపూర్ణ, బైరగోని సురేష్ గౌడ్, చింతల పరుశురాం,ఎడ్ల సుధాకర్ ,చీకటి మధు , పాలకుర్తి శ్రీనివాస్, వెలుపుల తిరుపతి, ఎక్కలదేవి జలంధర్, మండల తీగల జయశ్రీ కొనరావుపేట బోయిని నర్సయ్య, శంకర్ జింక వెంకటి, జవ్వాజి తిరుపతి గౌడ్ బొల్లారం తిరుపతి,మోతుకు మోహన్, దుర్గం తిరుపతి, ముష్కం శ్రీనివాస్, తీగల రవీందర్, జిన్నా అనిల్ వికాస్, శ్రీకాంత్, లంబ వేణు,అక్షయ్,పొన్నం మహేష్, సురభి సురేష్ రావు,పాక మహేష్,నేరెళ్ళ లింబయ్య గౌడ్, అవురం తిరుపతి, గుమ్మడి శివ, మనోహర్, ఆకుల నాగరాజ్,ఎక్కలదేవి హరీష్, పిల్లి వెంకటేష్, శ్రీనివాస్, వినోద్, దేవేందర్ పాల్గొన్నారు

# రైతులను బలోపేతం చేసే దిశగా పటిష్ట చర్యలు

**గ్రీన్ ఎనర్జీ పాలసీ క్రింద పెద్దపల్లి జిల్లాలో పి.ఏ.సి.ఎస్ ద్వారా 4 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి**

**ఐటీ మంత్రి శ్రీధర్ బాబు**

**మంథని రూరల్,ప్రభాతవార్త:**

రైతులను అన్ని రంగాల్లో బలోపేతం చేసే దిశ గా సంక్షేమకార్యక్రమాల అమలుతో పాటు అనుబంధ రంగాల అభివృద్ధికి పటిష్ట చర్యలు చేపట్టామని రాష్ట్ర ఐటి శాఖామంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు కోరారు. సోమవారం మంథని ప్రాంతంలో రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, కరీంనగర్ డిసిసిబి చైర్మన్ రవీందర్ రావు లతో కలిసి మంథని మండలం చిల్లపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర వేరు హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో 7 కోట్ల రూపాయలతో 5 ఎకరాల స్థలంలో నిర్మిస్తున్న రెండు గోదాములకు, గుంజపడుగు గ్రామంలో 2 కోట్ల 90 లక్షల రూపాయలతో పీఎం కుసుమ్ ద్వారా ప్యాక్స్ ఏర్పాటు చేయనున్న సోలార్ పవర్ ప్లాంట్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ



సహకార సంఘం మంథని ఆధ్వర్యంలో గుంజ పడుగు శివారులో పి.ఎం కుసుమ్ క్రింద రూ.3.5 కోట్ల రూపాయలతో 1 మెగా వాట్ సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు శంకు స్థాపన చేసుకున్నామని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్రీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా మన పెద్దపల్లి జిల్లాలో నంది మేడారం, కాల్వ శ్రీరాంపూర్, అప్పన్న పేట, మంథని ప్రాంతాలలో 1 మెగా వాట్ చోప్పున ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.4 నెలల కాలం లో ఈ విద్యుత్ ప్లాంట్ నిర్మాణం, గ్రిడ్ కనెక్షన్ పనులు పూర్తి చేయాలని అన్నారు. చిల్లపల్లి గ్రామం లో 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థంతో గోదాము లను 7 కోట్ల రూపాయలతో చేపట్టామని అన్నారు. గుంజపడుగు ప్రాంతంలో సహకార బ్యాంక్ ఏర్పాటుకు ప్రతిపాదనలు ఆర్.బి.ఐ కు పంపాలని మంత్రి సూచించారు. సహకార శాఖ లో 20 సంవత్సరాల కాలంగా తన వంతు కృషి చేస్తున్న కరీంనగర్ డిసిసిబి చైర్మన్ కు అభినందనలు తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో ఉండే రైతు సోదరులకు సన్న వడ్లకు 500 రూపాయల బోనస్, 2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నా మని అన్నారు.రైతు సంక్షేమ కార్యక్రమాలతో పాటు అనుబంధ రంగాలైన గోదాముల నిర్మాణం, పి.ఏ.సి.ఎస్ ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు నువ్వంటే కార్యక్రమాల వల్ల రైతులను బలోపేతం చేయడం జరుగుతుందని అన్నారు.మోలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాల అమలులో స్థానిక ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయసంస్థ చైర్మన్ ఆన్నయ్య గౌడ్, మంథని మార్కెటింగ్ కమిటీ చైర్మన్ వెంకన్న, ఆర్.డి.ఓ.సురేష్,సహకారసంఘ అధ్యక్షులు శ్రీనివాస్, తహసిల్దార్, ఎంపిడిఓ, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త



## ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**మంథని రూరల్ ,ప్రభాతవార్త:**



ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. సోమవారం మంథని మండలం చిల్లపల్లి గ్రామంలో మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్ ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాలలోని 7వ తరగతి పిల్లల ఇంగ్లీష్ రీడింగ్ స్కిల్స్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ పిల్లలకు చదవడం,రాయడం వంటి ప్రాథమిక విద్యా ప్రమాణాల పెంపు పై దృష్టి సారించాలని అన్నారు. విద్యార్థులకు చదవడం తో పాటు చదివింది అర్థం చేసుకోవడం కూడా రావాలని ఆ దిశగా మన బోధన ఉండాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో గేట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారుచేసి అందించాలని , అవసరమైన నిధులు మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు.అనంతరం అదే ప్రాంగణం లో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట హెడ్మాస్టర్ నరసింహారావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు .

## నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ

**మంథని రూరల్, ప్రభాతవార్త:**



మంథని మండల వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు మంథని (గద్దలపల్లి) ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సృజన్ ఆధ్వర్యంలో నూలిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాకతీయ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ సృజన్ మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువులో రాణించవచ్చున్నారు. జాతీయ నులిపురుగుల దినోత్సవంలో భాగంగా విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశామన్నారు. పిల్లల్లో ఎదుగుదలకు అవరోధంగా నిలిచే నులిపురుగుల నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు. మంథని మండల వ్యాప్తంగా 15,477 మంది పిల్లలకు నులిపురుగుల మాత్రలను వేశారన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ మేరీ సంపూర్ణ, హెచ్ఓ శ్రీనివాస్,ఉమాదేవి,ఎంఎల్ హెచ్ పి.శ్రావణి,సూపర్వైజర్లు ఉమాదేవి,సరస్వతి, శ్వేత,ఆశ వర్కర్లు రాధ అనురాధ,రమ,రేవతి, సంధ్య,సిబ్బంది, పాల్గొన్నారు.

## పురిగిరి క్షత్రియ పెరిక అధ్యక్షునిగా కుమార్

**రామగిరి ప్రభాతవార్త:**



రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని సెంటినరీకాలనీ శాఖ పురిగిరి క్షత్రియ పెరిక సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశమలో సెంటినరీ కాలనీ నూతన కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా ఉగ్గే కుమార్, ప్రధాన కార్యదర్శిగా దొమ్మటి రవీందర్, కోశాధికారిగా కందుల సదయ్య లను ఆదివారం సెంటినరీ కాలనీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అలాగే గౌరవ అధ్యక్షులు గా చుంచు కనకయ్య.గౌరవ సలహాదారు గా నరెడ్ల శ్రీనివాసరావు, బుద్దె శంకరయ్య, ఉపాధ్యక్షులు గా మార్త సతీష్, దుండె రాజేందర్. సహాయక కార్యదర్శులుగా నరెడ్ల రమేష్, కార్యవర్గ సభ్యులు గా కొట్టే భీమయ్య, చింతం మహేందర్,అంకతి సంతోష్, గొర్ల కుమార్, దొంగరి రమేష్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ పెరిక కుల సంఘం అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుల సభ్యులు బతుల రమేష్, చింతం కిరణ్ కుమార్, రామ్మోని రవి, దుండే తిరుపతి, దొమ్మటి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా మారుతి ప్రమాణస్వీకారం

**రామగిరి,ప్రభాతవార్త:**




లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ రేకులపల్లి శశాంక,జోనల్ చైర్మన్ సాదుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సోమవారం జరిగిన సమావేశంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ 2025-2026 నూతన కార్యవర్గాన్ని ముఖ్య అతిథి, ఇన్స్టాలేషన్ ఆఫీసర్ ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ మొర భంద్రేశం ప్రమాణ స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. అధ్యక్షులుగా మేకల మారుతి యాదవ్, కార్యదర్శిగా అబ్బు కేశవ రెడ్డి, కోశాధికారిగా కొప్పుల శ్రీపాద రావు, చీఫ్ కో ఆర్డినేటర్ గా మొల్మురి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా కదారి కళాధర్ రెడ్డి, దుబ్బాక సత్య రెడ్డి, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ గా డా.శరణ్య యాదవ్, ఎడ్యుకేషనల్ సర్వీస్ ఇంచార్జిగా జి.సత్యనారాయణ, మెంబర్షిప్ ఇంచార్జిగా కాటం సత్యం, మీడియా ఇంచార్జ్ గా పీవీ రావు, సోషల్ సర్వీస్ ఇంచార్జిగా టీవీ సురేష్ బాబు, క్లబ్ డైరెక్టర్ లుగా మిరియాల రాజి రెడ్డి,గంట వెంకటరమణ రెడ్డి,పున్నం మధుకర్ రెడ్డి,ఎల్లంకి రామారావు,బెల్లం శ్రీనివాస్, దొడ్ల శ్రీనివాస్, ఇ. లక్ష్మీ నారాయణ, జి. శ్రావణ్ కుమార్, గుండా శ్రీనివాస్, ఎలువక ఓదెలు,పరామకుషం శ్రీనివాస్ చారిలు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేయడంలో లైన్స్ క్లబ్ ముఖ్య పాత్ర పోషిస్తుందని, సేవ చేయాలనుకునే వారికి లైన్స్ క్లబ్ ఒక మంచి వేదిక అవుతుందని తెలిపారు, నూతన కార్యవర్గానికి పలుకురు ప్రముఖుల హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

## అనుమతి లేకుండా ఇసుక అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు

**ఎల్ యం డి ఎస్సై శ్రీకాంత్ గౌడ్**

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**

అక్రమంగా ఇసుక తరలిస్తున్న బొలోరాను పట్టుకొని ఒకరిపై కేసు నమోదు చేసినట్లు ఎల్ఎండిఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం తిమ్మాపూర్ మండలం రేణిగుంట వాగు నుండి అక్రమంగా తరలిస్తున్న బోలోరా ను రేణిగుంట గ్రామ శివారు లో పట్టుకున్నారు.ట్రాక్టర్ డ్రైవర్ ఓనర్ గీకురు రమేష్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

## భూముల అక్రమ రిజిస్ట్రేషన్ పై విచారణ జరపాలి

**మంథని,ప్రభాతవార్త:**



అక్రమ రిజిస్ట్రేషన్ చేసిన భూములపైన విచారణ జరపాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా జిల్లా కమిటీ సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.మంథని రెవెన్యూ కార్యాలయంలో ఎమ్మార్వో గా పని చేసిన బండి ప్రకాష్ రిజిస్ట్రేషన్ చేసిన భూములపైన తక్షణమే విచారణ జరిపి బాధితుడైన శనిగల గంగయ్య కుటుంబానికి న్యాయం చేయాలని ఆయన కోరారు. మంథని మండలం వెంకటాపూర్ గ్రామంలో శనిగల గంగయ్య అనే రైతు తనకు జరిగిన అన్యాయంపై పత్రికాముఖంగా వెల్లడించిన అధికారులు స్పందించలేదని ముఖ్యమంత్రి లేఖ రాశారు. అక్రమ రిజిస్ట్రేషన్ చేసిన భూములపైన విజిలిన్స్ విచారణ జరిపి, బాధితుడికి న్యాయం చేయాలని ఆయన పేర్కొన్నారు.

## విద్యార్థులకు అల్బెండజోల్ టాబ్లెట్లు పంపిణీ

**తిమ్మాపూర్, ప్రభాతవార్త:**



జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని పారువెల్ల మరియు గన్నేరువరం జిల్లా పరిషత్ పాఠశాల లో అంగన్వాడి సెంటర్ లో పిల్లలకు అల్బెండజోల్ టాబ్లెట్లు పంపిణీ చేశారు.డాక్టర్ ఉపేందర్ , ఎచ్ ఎం రామయ్య,ఎఎన్ఎం భులక్ష్మి, ఎచ్ ఎం విజయ్ పాల్ రెడ్డి, ఆశ వర్కర్ విజయలక్ష్మి, అంగన్వాడి టీచర్ ప్రేమలత ,తల్లులు, పిల్లలు, ఉపాద్యాయులు , సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలి : రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి, ప్రభాతవార్త:

పాఠశాలల్లోని ప్రతి ఒక్క విద్యార్థి పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని రాష్ట్ర ఎస్సీ సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజర య్యారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ భోజనం చేసే ముందు



చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. నులిపురు గుల వ్యాధి నివారణ విషయంలో పరిశుభ్రత మాత్రమే కీలకమని అన్నారు. పరిశుభ్రత పాటిస్తే శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం సైతం బాగుంటుందని అన్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువులో రాణిస్తారని పేర్కొన్నారు. కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ చిలుముల లావణ్య, దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్, డిఎంఅండ్ హెచ్ ఓ ప్రమోద్ కుమార్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ శ్రీనివాస్, సిడిపిఓ వాణిశ్రీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

ఎండపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని ప్రాథమిక పాఠశాల గుల్లకోటలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం నిర్వహించడం జరిగింది. విద్యార్థులకు ఆరోగ్యకరమైన అలవాట్లకు సంబంధించి పలు సూచనలు చేసిన అనంతరం అల్బెండజోల్ మాత్రలు అందరికీ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి, వి ప్రశాంత్, ఎన్ నరేష్ కుమార్, కే కృష్ణారెడ్డి, ఏఎన్ఎం సునిత ,ఆరోగ్య కార్యకర్తలు, స్వప్న ,లక్ష్మి, సుజాతలు పాల్గొన్నారు.

## కోతులు, కుక్కల దాడుల నుండి ప్రజలను రక్షించండి

**జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలోమాజీ సర్పంచ్ ఎరుకల శ్రీనివాస్ గౌడ్ వినతి**

మానకొండూర్, ప్రభాతవార్త:



మానకొండూరు మండల పరిధిలోని శ్రీనివాస్ నగర్ గ్రామంలో కోతులు, కుక్కలు గుంపులు గుంపులుగా పలు వీధుల్లో రహదారిపై సంచరిస్తూ ప్రజలపై దాడి చేసి తీవ్ర గాయాలు చేస్తున్నాయని వాటి నుండి ప్రజలను రక్షించాలని గ్రామ మాజీ సర్పంచ్ ఎరుకల శ్రీనివాస్ గౌడ్ జిల్లా కలెక్టర్ పమేల సత్పతికి ప్రజావాణిలో సోమవారం వినతి పత్రం అందజేశారు. శ్రీనివాస్నగర్ గ్రామంలో గత కొన్ని నెలలుగా కోతులు గుంపులుగుంపులుగా తిరుగుతూ పెంకుటిల్లు ఇంటి పైకప్పులను తొలగిస్తూ ఇంట్లోకి చొరబడి వస్తువులను ధ్వంసం చేస్తూ, ఇంట్లోని వస్తువులను ఎత్తుక వెళ్తున్నాయని, ఒంటరిగా వెళ్తున్న ప్రజలపై దాడులు చేపట్టి గాయపరుస్తున్నాయని తెలిపారు. అలాగే గ్రామంలో కుక్కలు సంచరిస్తూ పశువులను చిన్నపిల్లలపై, రహదారిపై వెళ్తున్న ప్రజలపై దాడులు చేపడుతున్నాయని తెలిపారు. అంతేకాకుండా కుక్కలు ఇంటి ఆవరణలోని ఉన్నటువంటి నీటిని తాగుతున్నాయని, ఆరవేసిన బట్టల పై పడుకోవడంతో వాటి వలన వ్యాధి ప్రజలకు వస్తాయేమో అని ప్రజలు భయపడుతున్నారని తెలిపారు. గ్రామంలో తిరిగే కుక్కలు వింత వ్యాధి చర్మవ్యాధులతో సంచరిస్తున్నాయని తెలిపారు. కోతులు కుక్కల బెడదతో గ్రామంలో భయభ్రాంతులకు గురవుతున్న ప్రజా సమస్యలపై అధికారుల స్పందించి గ్రామంలోనీ కోతులు ,కుక్కల బెడద నుండి ప్రజలను రక్షించాలని వినతి పత్రంలో మాజీ సర్పంచ్ ఎరుకల శ్రీనివాస్ గౌడ్ జిల్లా కలెక్టర్ ను కోరారు.

## నులి పురుగులు పిల్లల ఆరోగ్యా న్ని ప్రభావితం చేస్తాయి

మానకొండూరు, ప్రభాతవార్త:

నులిపురుగులు పిల్లల ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయని వెల్ది గ్రామ ప్రధానోపాధ్యాయులు రాపల్లి శ్రీనివాస్ అన్నారు. సోమ వారం జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా వెల్ది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రభుత్వ హైస్కూల్లోని 66 మంది విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రమే వేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఇవి మనుషుల పేగుల్లో జీవించే పరాన జీవులు, నిత్యం తగినంత పోషకాహారం భుజిస్తున్న, ఒకటి నుండి 19 ఏళ్లలో పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనత, ఆకలి లేకపోవడం, కడుపునొప్పి, వికారం వాంతులు విరేచనాలు బలహీనత బరువు తగ్గడం లాంటి లక్షణాలు కనిపిస్తే నులి పురుగుల ప్రభావమేనని తల్లిదండ్రులు అనుమానించాలని తెలిపారు. పేగులో చేరిన నులిపురుగులను నివారిస్తేనే పిల్లలు శక్తివంతంగా ఉత్సాహంగా ఉంటారని అన్నారు. ఈ మాత్రలను రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ సుమతి, ఆశా వర్కర్లు ఎడ్ల భాగ్య, భాగ్య పాల్గొన్నారు.

## ఎండపల్లిలో ఎక్స్ప్రెస్ బస్సులు నిలపాలని గ్రామస్తుల నిరసన

ఎండపల్లి, ప్రభాతవార్త:



మండల కేంద్రం లో ఆర్టీసి ఎక్స్ ప్రెస్ బస్సు లు నిలపాలని సోమ వారం మండల కేంద్రానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ మారం జలంధర్ రెడ్డి గ్రామస్తుల ఆధ్వర్యంలో రాష్ట్ర రహదారి పక్కన బస్ షెల్టర్ ముందు గ్రామస్థులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఎండపల్లి గ్రామం మండలంగా మారిన కూడా ఇక్కడ ఎక్స్ ప్రెస్ బస్సు లు నిలపడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. బస్సు లు నిలపకపోవడం వల్ల గ్రామానికి సంబంధించిన ఉద్యోగులు పాఠశాల, కళాశాలల పిల్లలు తీవ్రమైన అవస్థలు పడుతున్నారని వారు ప్రభుత్వం పై నిరసన వ్యక్తం చేశారు. తక్షణమే సంక్షేమ శాఖ మంత్రి అద్లూరి లక్ష్మణ్ కుమార్ జోక్యం చేసుకొని ఆర్టీసీ ఉన్నతాధికారులతో మాట్లాడి ఎక్స్ ప్రెస్ బస్సు లు ఎండపల్లి బస్ స్టాప్ లో నిలిపే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్య క్రమంలో ఉప సర్పంచ్ సతీష్ గ్రామస్తులు మండల బారాస నాయకులు పాల్గొన్నారు.

## చిరుత కాదు ... ధర్మపురిలో సంచరించింది హైనా

**అటవీశాఖ రేంజ్ అధికారి శ్రీనాథ్**

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి శివారులో రెండు రోజుల క్రితం సంచరించిన జంతువు చిరుత పులి కాదని, హైనా అని అటవీశాఖ రేంజ్ అధికారి శ్రీనాథ్ పేర్కొన్నారు. ధర్మపురి అటవీశాఖ కార్యాలయంలో సోమవారం పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ధర్మపురి శివారులోని పోచంపంపు వద్ద చిరుత కనిపించిందని ఓ రైతు అందించిన సమాచారం మేరకు అటవీశాఖ సిబ్బంది ఆదివారం అక్కడికి వెళ్లడం జరిగిందని తెలిపారు. అట్టి స్థలంలో అటవీ జంతువులకు సంబంధించి కొన్ని పాదముద్రలు కనిపించగా వాటిని వైల్డ్ లైఫ్ నిపుణులకు పంపించడం జరిగిందని వివరించారు. వర్షం కారణంతో పాద ముద్రలు సరిగా కనిపించకపోవడంతో చిరుత పులి ముద్రలుగా భావించడం జరిగిందని, దాంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించామని అన్నారు. సోమవారం ఉదయం మరోసారి చిరుత సంచరిస్తుందని సమాచారం అండగా, గిరకల కాలనీ, కమలాపూర్ శివారుణకు అటవీశాఖ సిబ్బంది వెళ్లగా అక్కడ అడవి జంతువుల పాదముద్రలు కనిపించడంతో వాటి ఫోటోలను సేకరించి తిరిగి వైల్డ్ లైఫ్ నిపుణులకు పంపించగా పాదముద్రలు చిరుత పులివి కాదని , అవి హైనాకు సంబంధించినవని నిర్ధారించారు. ధర్మపురి ప్రజలు ఇలాంటి భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదని సూచించారు. మేకలు, గొర్లు కాసే గొర్ల కాపరులు అప్రమత్తంగా ఉండాలని వాటిపై దాడి చేసే అవకాశం ఉంటుందని సూచించారు. ఈ సందర్భంగా ఆయన వెంట డిప్యూటీ రేంజ్ అధికారి సదాశివ్, బీట్ అధికారులు ఉన్నారు.

# ధర్మపురి వార్త



## రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

**వ్యవసాయ అధికారి బోట్ల కరుణ**

గొల్లపల్లి, ప్రభాతవార్త:

కొత్తగా పట్టాదార్ పాస్ పుస్తకం పొందిన రైతులు రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని గొల్లపల్లి వ్యవసాయ అధికారి బొట్ల కరుణ కోరారు. జూన్ 5 2025 లోపు పట్టాదార్ పాస్ పుస్తకాలు పొందిన రైతులు 18 నుండి59 సంవత్సరాల వయసు కలిగిన వారు ఈ పథకానికి అర్హులన్నారు. దరఖాస్తుదారులు పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డు దరఖాస్తుకు జత చేసి రైతు వేదికలో అందజేయాలన్నారు. ఇప్పటికే రైతు బీమా ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని రైతు బీమా ఎల్ఐసి ఐడి కలిగి ఉండి రైతులు తమ వివరాలు ఏమైనా మార్పులు చేసుకోవాలనుకుంటే ఈ నెల 12వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అదనపు సమాచారం కోసం సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారులను సంప్రదించాలని సూచించారు.

## రూ. 2.5 లక్షల ఎల్ఓసి మంజూరు

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని వెంగళయి పేట గ్రామానికి చెందిన ముని రా బేగం అనారోగ్యంతో ఆసుపత్రి చికిత్స చేసుకోలేని స్థితిలో ఉన్నారని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లురి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా రూ. 2.5 లక్షల ఎల్ఓసినీ చికిత్స నిమిత్తం మంజూరు చేశారు. మంజూరైన ఎల్ వో సి ని మునిరాబేగం కుటుంబ సభ్యులకు సోమవారం కాంగ్రెస్ నాయకులు కడారి తిరుపతి అందజేశారు. నాయకులు చెట్ల కిషన్, తోట మల్లేశం, కుంచె రాజేందర్, నాడెం రవీందర్ తదితరులు ఉన్నారు.

## అల్ఫోర్స్ లో నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:



విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం కరీంనగర్ వావిలాల పల్లిలోని అల్ఫోర్స్ టైనీటాట్స్ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు నిర్వహించినటువంటి నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు... విద్యార్థులకు ఆరోగ్యం పట్ల అవగాహన కార్యక్రమాలను నిర్వహించడమే కాకుండా వారికి ఆరోగ్యకరమైన అలవాట్లను అలవర్చడం ఈ కాలంలో ఒక గొప్ప సవాలుగా మారిందని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థుల్లో పౌష్టికర ఆహారం పట్ల విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులకు అవగాహన లేమి వలన రోగాల బారిన పడటం చాలా విచారకరమని తెలిపారు. ఈ మాత్రల ద్వారా విద్యార్థులకు శరీరం యొక్క రోగ నిరోధక వ్యవస్థను విస్తరింప చేయవచ్చుని, అంటువ్యాధులను చికిత్స చేయడానికి ఉపయోగపడతాయని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల శ్రేయస్సే లక్ష్యంగా, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడమే ధ్యేయంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం చాలా హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి సహకార బ్యాంకులు ఉపయోగపడాలి

### రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి డి.శ్రీధర్ బాబు

### ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనం, సహకార బ్యాంకు బ్రాంచ్‌ను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

రైతుల సంక్షేమానికి సహకార బ్యాంకులు ఉపయోగ పడాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు. సోమవారం కమాన్‌పూర్ మండలంలో రూ.65 లక్షలతో నిర్మించిన నూతన పిఎసిఎస్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం) భవనాన్ని, రూ.79 లక్షలతో నిర్మించిన జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ బ్రాంచ్ భవనాన్ని, కరీంనగర్ డిసిసిబి చైర్మన్ రవీందర్ రావు, జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష లతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, కమాన్‌పూర్ మండలంలో సహకార బ్యాంకు బ్రాంచ్ ప్రారంభించిన సందర్భంగా రైతులకు సహకార సంఘ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం లో గత సంవత్సర కాలంలో రైతు సంక్షేమం దిశగా రాజీ లేకుండా చర్యలు చేపట్టామని అన్నారు. జిల్లా సహకార కేంద్రం బ్యాంక్ బ్రాంచ్ నందు డిపాజిటర్లకు, కస్టమర్లకు అన్ని రకాల సౌకర్యాలు ఉండే విధంగా నిర్మించడం జరిగిందని అన్నారు. పేద ప్రజలకు ప్రభుత్వం అందించే సంక్షేమ కార్యక్రమాలను వారికి చేర్చేందుకు బ్యాంకులు ఉపయోగ పడతాయని అన్నారు. రైతుల సంక్షేమం దృష్ట్యా సహకార బ్యాంకులో దోహదపడతాయని అన్నారు. రైతులకు అందుబాటులో ఉండే విధంగా కమాన్‌పూర్ మండల కేంద్రంలో సహకార బ్యాంక్ బ్రాంచ్ ఏర్పాటు చేశామని అన్నారు. కరీంనగర్ డిసిసిబి చైర్మన్ రవీందర్ రావు మాట్లాడుతూ, కమాన్‌పూర్ మండలంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనాన్ని, సహకారం బ్యాంక్ బ్రాంచ్ భవనాన్ని మంత్రి చేతుల మీదుగా ప్రారంభించడం



జరిగిందని అన్నారు. కేంద్ర సహకార బ్యాంకులో 72 శాఖలు ఉంటే 32 భవనాలు నిర్మించుకోవడం జరిగిందని,సహకార సొసైటీ ద్వారా కూడా భవనాలు బ్యాంకుకు అద్దె ఇవ్వడం జరుగుతుందని అన్నారు. గతంలో 70కోట్ల నష్టం 400 కోట్ల వ్యాపారంతో ఉన్న సహకార బ్యాంకును నేడు 7200 కోట్ల వ్యాపారం, 120 కోట్ల లాభాలతో నడిచేలా అభివృద్ధి చేశామని, ప్రతి సంవత్సరం కస్టమర్లకు వాటాదారులకు బోనస్ కూడా అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ గౌడ్, ఆర్‌డిఓ సురేష్, తహసీల్దార్, ఎంపిడిఓ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి ఆర్జీ2లో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి..

## సింగరేణి ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2లో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిఎం బి.వెంకటయ్య సూచించారు. జిఎం కార్యాలయం లోని కన్వెన్షన్ హాల్‌లో జిఎం స్వతంత్ర దినోత్సవ వేడుకలపై ఏరియా ముఖ్య అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆగస్టు 15న నిర్వహించే స్వతంత్ర దినోత్సవ వేడుకలను కమ్యూనిటీ హాల్ ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదట జాతీయ జండా ఆవిష్కరణ, సెక్యూరిటీ సిబ్బందిచే గౌరవ వందనం, ముఖ్య అతిథి స్వతంత్ర దినోత్సవ సందేశం, అనంతరం ఏరియా నుండి ఎంపికైన ఉత్తమ ఉద్యోగులకు సన్మాన కార్యక్రమం, అనంతరం పాఠశాల విధ్యార్థిని విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ వేడుకలకు వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కార్యక్రమము విజయవంతమయ్యేలా చూడాలని ఏరియా అధికారులకు జిఎం బి.వెంకటయ్య తెలిపారు. ఈ సమావేశంలో వకీలుపల్లి ఏజంట్ ఎ.నెహ్రూ, ఓసిపి3 ప్రాజెక్ట్ అధికారి ఉదయ్ హరిజన్, ఏరియా ఇంజినీర్ సుజన్ మెహ్రా, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి పి.అరవింద్ రావు, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, డీజీఎం సివిల్ ధనుంజయ, డీజీఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, డిజిఎం వర్క్ షాప్ రాంరెడ్డి, వకీల్ పల్లి మేనేజర్ రవికిరణ్, సీనియర్ సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి జె.సునీత, ఎన్విరాన్మెంట్ అధికారి వేణు కుమార్, శ్రవణ్ మేనేజ్మెంట్ ట్రైనీ ఐఇ, సీనియర్ పర్సనల్ అధికారి సాధన్ పాల్గొన్నారు.



## సివిల్స్ అభ్యర్థులకు రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం ఎంతో మేలు..

### సివిల్స్ సాధించాలనుకునే తెలంగాణ యువతకు ఆర్థిక ఇబ్బందులు ఆటంకంగా మారదకూడదనే ఉద్దేశ్యంతోనే రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం : రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చెర్మన్, ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్

గోదావరిఖని, ప్రభాతవార్త : సివిల్స్ సాధించాలనుకునే తెలంగాణ యువతకు ఆర్థిక ఇబ్బందులు ఆటంకంగా మారదకూడదనే ఉద్దేశ్యంతోనే సింగరేణి సౌజన్యంతో రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం కార్యక్రమం చేపడుతుందని రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చెర్మన్, ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ అన్నారు. హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌లో రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు, కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలతో సహా జనక్ ప్రసాద్ పాల్గొని మాట్లాడారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత కార్మికుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామని, ముఖ్యంగా గత ప్రభుత్వంలో దివాలా తీసిన సింగరేణి ఒక బొగ్గు గని కూడా ప్రారంభించలేదని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నాయకత్వంలో 5 కొత్త గనులు తేవడమే కాకుండా 10 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థం ఉన్న నైని బొగ్గు బ్లాక్‌ను తేవటం గర్వకారణం అని అన్నారు. అలాగే రాజస్థాన్ ప్రభుత్వంతో సోలార్, థర్మల్ విద్యుత్ ప్లాంట్లు నెలకొల్పడం వల్ల సింగరేణికి జాతీయ హోదా లభించిందని, పేర్కొన్నారు. అలాగే సింగరేణిలో కార్మికుల సంక్షేమం కోసం మరింత దృష్టి సారించాలని, పెర్క్స్ మీద ఐటి మాఫీ, సొంతింటి కల, 35 శాతం లాభాల వాటా, అధికారుల పిఆర్‌పి, మారుపేర్ల మార్పు, మెడికల్ బోర్డు లాంటి వివిధ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.





## ప్రజావాణి అర్జీలకు సత్వర పరిష్కార మార్గం చూపాలి..

### జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ప్రజావాణిలో వచ్చే అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్ర మంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ బి.ఎస్ లత, ఆర్డీఓలతో తో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 40 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల, కోరుట్ల, ఆర్డీఓలు మధుసుధన్, జివాకర్ రెడ్డి, డి ఆర్ డి ఓ రఘు వరన్, వివిధ జిల్లా అధికారులు, తహసీల్దర్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ డే - బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్,

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:.. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు అశోక్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 15 మంది అర్జీదారులతో ఎస్పీ గారు స్వయంగా కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఫిర్యాదుల పూర్తి వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ డే లో వచ్చే ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిం చడంతో పాటు పెండింగులో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటు న్నామని చెప్పారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## నులిపురుగులతో శారీరక, మానసిక ఎదుగుదల మందగిస్తుంది

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి.అన్నప్రసన్న కుమారి

### పాఠశాలల అల్బెండజోల్ మాత్రల పంపిణీ

పెద్దపల్లి, ప్రభాతవార్త : పిల్లల్లో నులిపురుగులతో శారీరక, మానసిక ఎదుగుదల మందగిస్తుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి.అన్న ప్రసన్న కుమారి అన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి ప్రగతి నగర్ జడ్పిహెచ్ఎస్‌లో డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ అన్నప్రసన్న కుమారి పాఠశాల పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రక్తహీనత, చదువుపై శ్రద్ధ తగ్గడం, చిరాకు, మతిమరుపు లాంటి లక్షణాలు ఉంటాయని అన్నారు. నులి పురుగుల నిర్మూలనకు మాత్ర మింగటంతో పాటు అదనంగా నులిపురుగుల సంక్రమణ వ్యాప్తిని నిరోధించటానికి, పరిసరాల పరిశుభ్రత, పాదరక్షలు ధరించుట, మరుగుదొడ్డి వాడుట, చేతులను శుభ్రంగా కడగడం, పండ్లను, కూరగాయలను కడుగుట, ఆహారం పై మూతను ఉంచుట, పరిశుభ్రమైన నీరును త్రాగుట, గోర్లను చిన్నవిగా ఉంచుకొనుట చేయాలి అని అన్నారు. అల్బెండజోల్ మాత్రను మింగడం వలన పిల్లలు రక్తహీనతను నివారించుకోవచ్చని, పోషకాల గ్రాహ్యత, వ్యాధి నిరోధకత ప్రయోజనాలు పొందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో 706 అంగన్ వాడీ కేంద్రాలలో, ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు 541, ప్రైవేటు పాఠశాల లు161 , ప్రభుత్వ జూనియర్ కళాశాలలు 37, ప్రైవేటు జూనియర్ కళాశాలలు 19, మొత్తం 1,97, 070 మంది 119 సంవత్సరాల లోపు పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయడం జరుగుతుందని వివరించారు. సోమవారం 1,75,736 పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయడం జరిగిందని, హాజరు కాని పిల్లలకు మలి దశగా ఈ నెల 18వ తేదిన మాప్ అప్ డే రోజున అల్బెండజోల్ మాత్రలను మింగించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ (సిహెచ్అండ్ఐ) డాక్టర్ బి.కిరణ్ కుమార్, ప్రధానోపాధ్యాయులు కె.అరుణ, ఆర్‌బిఎస్‌కె వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

